నవతెలంగాణ
కరీంనగర్
గురువారం 25 మే 2023

కూల్చిన పేదల ఇండ్లను తిరిగి నిర్మించాలి

- లేదా డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలి
- మంత్రి గంగుల ఎందుకు స్పందించడం లేదు?
- సీపీఐ(ఎం) కరీంనగర్ నగర కార్యదర్శి గుడికందుల సత్యం

నవతెలంగాణ - కరీంనగర్ : కరీంనగర్ నగరంలోని 19వ డివిజన్ రేకుర్తిలో 194వ సర్వే నెంబర్‌లో జరీనా నగర్, సింహాద్రినగర్‌లోని పేద ముస్లింల ఇండ్లను తిరిగి నిర్మించాలని, లేదా బాధితులకు డబుల్ బెడ్‌రూం ఇండ్లు ఇవ్వాలని సీపీఐ(ఎం) నగర కార్యదర్శి గుడికందుల సత్యం డిమాండ్ చేశారు. ఈ మేరకు ఇండ్లు కూల్చిన ప్రదేశాన్ని బుధవారం సీపీఐ(ఎం) నగర కమిటీ ఆధ్వర్యంలో సందర్శించి, బాధితులతో మాట్లాడారు. అనంతరం గుడికందుల సత్యం మాట్లాడుతూ ఇక్కడి భూములకు డిమాండ్ రావడంతో రియల్ ఎస్టేట్ భూ మాఫియా కన్ను పేదల భూములపై పడిందన్నారు. వారికి రెవెన్యూ యంత్రాంగం వత్తాసు పలుకుతూ, ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా పేదల ఇండ్లను కూల్చడం సిగ్గుచేటని అన్నారు. ఈ విషయంపై స్థానిక ఎమ్మెల్యే, మంత్రి గంగుల కమలాకర్ ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. ప్రభుత్వ భూమిలో స్థిరనివాసం ఏర్పాటు చేసుకుంటే జీవో 58, 59 ప్రకారం రెవెన్యూ అధికారులు ప్రభుత్వ భూములను రెగ్యులరైజ్ చేయాల్సింది పోయి, రియల్ ఎస్టేట్ మాఫియా అయిన రత్నాకర్‌రెడ్డి వద్ద డబ్బులకు లొంగి సెలవు దినం అయినా అత్యుత్సాహంతో పేదల ఇండ్లను కూల్చి వేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనిపై రాష్ట్ర మంత్రి గంగుల కమలాకర్, కలెక్టర్ వెంటనే స్పందించి, పేదల ఇండ్లను కూల్చివేసిన వారిని గుర్తించి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. లేకుంటే సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో బాధితులతో కలిసి పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) నగర కమిటీ సభ్యులు పున్నం రవి, కొంపల్లి సాగర్, అరవింద్, నాయకులు శ్రీకాంత్, శ్రీనివాస్, శ్రీకాంత్, హైమద్, తదితరులు పాల్గొన్నారు.



బాధితులతో మాట్లాడుతున్న సీపీఐ(ఎం) నగర కార్యదర్శి గుడికందుల సత్యం

ఆర్థిక సహాయం అందజేత

నవతెలంగాణ - జమ్మికుంట : జమ్మికుంట మున్సిపల్ అబాది జమ్మికుంటకు చెందిన కాంగ్రెస్ కార్యకర్త సందీప్ గత సంవత్సరం క్రితం ప్రమాదంలో మృతిచెందాడు. బుధవారం గ్రామంలో సంవత్సరీకం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి వెంకట్ పంపించిన రూ.10వేలను నాయకులు కుటుంబ సభ్యులకు అందజేశారు. జమ్మికుంట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మొలుగూరి సదయ్య, టౌన్ ఉపాధ్యక్షుడు కుమార్‌గౌడ్, నాయకులు కసుబోజుల వెంకన్న, గురవు మురళి ఉన్నారు.


ఆర్థిక సహాయం అందజేస్తున్న కాంగ్రెస్ నాయకులు

ప్రజావ్యతిరేక బీజేపీని గద్దె దించాలి

సీపీఐ(ఎం) కరీంనగర్ జిల్లా కార్యదర్శి వాసుదేవరెడ్డి

నవతెలంగాణ - జమ్మికుంట

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం 9 సంవత్సరాల పాలనలో ప్రజావ్యతిరేక విధనాలు అనుసరిస్తుందని.. ఆ పార్టీని గద్దె దించేందుకు ప్రజలు సిద్ధం కావాలని సీపీఐ(ఎం) కరీంనగర్ జిల్లా కార్యదర్శి వాసుదేవరెడ్డి అన్నారు. బడుగు బలహీన వర్గాల, పేద ప్రజల సంక్షేమం గాలికొదిలి కార్పొరేట్లకు, పెట్టుబడుదారులకు అనుకూలమైన చట్టాలు చేస్తూ ధనవంతులను మరింత ధనవంతులుగా, పేదవారిని మరింత పేదరికంలోకి బీజేపీ ప్రభుత్వం నెట్టివేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం జమ్మికుంట పట్టణంలోని మోత్కులగూడెం చౌరస్తాలోని పార్టీ కార్యాలయంలో శాఖ కార్యదర్శుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్మికుల పొట్టగొట్టే జీవోలు తీసుకొచ్చిందని, 44 లేబర్ చట్టాలను నాలుగు కోడ్‌లుగా తెచ్చిందన్నారు. పని గంటల పెంపు తగదన్నారు. తాము అధికారంలోకి వస్తే ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామన్న బీజేపీ ఇవ్వకపోగా.. ఉన్న ఉద్యోగాలు ఊడ పీకిందని విమర్శించారు. బేటి బచావో బేటి పడావో అన్న నినాదం కేవలం నినాదం గానే బీజేపీ చూస్తుందన్నారు. దేశ ప్రతిష్ఠను, కీర్తిని వ్యాపింపజేసే మహిళా రెజ్లర్లపై బీజేపీ ఎంపీ లైంగిక వేధింపులకు పాల్పడడం సిగ్గుచేటు అని దుయ్యబట్టారు. వేధింపులకు గురి చేసిన సదరు ఎంపీపై చర్యలు తీసుకోవాలని సుమారు రెండు నెలలుగా క్రీడాకారులు ఢిల్లీ నడిబొడ్డున శాంతియుత ఆందోళన నిర్వహిస్తుంటే కేంద్రప్రభుత్వం తమకు పట్టనట్లు వ్యవహరించడం శోచనీయ మన్నారు. వెంటనే సదరు ఎంపీని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. మహిళలకు 33 శాతం రిజర్వేషన్ బిల్లు పార్లమెంట్‌లో ప్రవేశపెట్టి ఆమోదించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నికల హామీలను అమలు చేయకుండా కాలయాపన చేస్తుందని విమర్శించారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించినవి వెంటనే అర్హులైన పేదలకు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. 57సంవత్సరాల దాటిన ప్రతి వ్యక్తికి పింఛన్ సౌకర్యం కల్పించాలని, నిరుద్యోగ భృతి వెంటనే ఇవ్వాలన్నారు. పేదలకు రేషన్ కార్డులు మంజూరు చేయాలని, పేదలకు ఇంటి స్థలం కేటాయించి గృహ నిర్మాణానికి ఐదు లక్షలు నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఏకకాలంలో లక్ష రూపాయల రైతు రుణమాఫీ ప్రకటించి అమలు చేయాలని, కౌలు రైతులందరికీ గుర్తింపు కార్డులు ఇచ్చి స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం రుణాలు మంజూరు చేయాలని కోరారు. రాబోయే రోజుల్లో పై సమస్యల పరిష్కారం కోసం అర్హులైన పేదలు, సీపీఐ(ఎం) నిర్వహించే ఆందోళన పోరాటాలలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. సమావేశంలో పార్టీ జోన్ కార్యదర్శి శీలం అశోక్, జోన్ కమిటీ సభ్యులు కొప్పుల శంకర్, రాములు, జక్కుల రమేష్, బాసిర సంపత్‌రావు, శ్రీకాంత్, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వాసుదేవరెడ్డి

క్రమశిక్షణతో విధులు నిర్వర్తించాలి

రాజన్న జోన్ డీఐజీ రమేష్‌నాయుడు ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లో తనిఖీ

నవతెలంగాణ - కరీంనగర్ క్రైం

ట్రాఫిక్ పోలీసులు క్రమశిక్షణతో విధులు నిర్వర్తించాలని రాజన్న జోన్ డీఐజీ కే.రమేష్‌నాయుడు సూచించారు. కరీంనగర్‌లోని ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌ను బుధవారం ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఏసీపీ విజయ్ కుమార్ పుష్పగుచ్చాలు అందజేసి స్వాగతం పలికారు. పోలీసు గౌరవ వందనం స్వీకరించారు. పోలీస్ స్టేషన్ ఆవరణలో డీఐజీతో పాటు, పోలీస్ కమిషనర్ ఎల్.సుబ్బరాయుడు మొక్కలు నాటారు. అనంతరం రికార్డులను పరిశీలించారు. ట్రాఫిక్ నియంత్రణ, క్రమబద్ధీకరణ కోసం తీసుకుంటున్న చర్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డీఐజీ కె.రమేష్‌నాయుడు మాట్లాడుతూ.. ట్రాఫిక్ పోలీసులు ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా సేవలందించా లన్నారు. ఎక్కువగా ప్రజలకు కనిపించే విధంగా ఉండే ట్రాఫిక్ పోలీసులను 99శాతం ప్రజలు గమనిస్తుంటారని, విధుల్లో క్రమశిక్షణ తో మెదులుతూ చురుకుగా ఉండాల ని చెప్పారు. శాస్త్రీయ బద్ధమైన రీతిలో విధులను నిర్వహించేందుకు ట్రాఫిక్ పోలీసులు వివిధ రకాల శిక్షణలు పొందేందుకు ఆసక్తి చూపాలని తెలిపారు. కరీంనగర్‌లో ట్రాఫిక్ సిగ్నల్స్ వినియోగంలోకి రావడం ద్వారా 50శాతం శారీరక శ్రమ తగ్గుతుందని చెప్పారు. నగరంలో ట్రాఫిక్ క్రమబద్ధీకరణ చర్యలను సమర్థవంతంగా నిర్వహిస్తు న్నారని సంతృప్తి వ్యక్తం చేశారు. ట్రాఫిక్ పోలీసుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో పోలీస్ కమిషనర్ సుబ్బరాయుడు, ఏసీపీ విజయ్ కుమార్, ఇన్‌స్పెక్టర్లు తిరుమల్, నాగార్జునరావు, పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.


మాట్లాడుతున్న డీఐజీ రమేష్ నాయుడు

పారిశుధ్య పనుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

అదనపు కలెక్టర్ గరీమా అగర్వాల్

నవతెలంగాణ - హుజురాబాద్ : పట్టణాలు పరిశుభ్రంగా ఉండేందుకు ప్రభుత్వం చేపట్టిన ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమం పనుల పట్ల అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని కరీంనగర్ అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్ అన్నారు. బుధవారం హుజురాబాద్ మున్సిపల్ పరిధిలోని 22, 29, 2, వార్డుల్లో పనులను ఆమె పరిశీలించారు. మున్సిపల్ కార్యాలయ ఆవరణలో జరుగుతున్న డిఆర్సిసి, ఇతర ప్రాంతాల్లో ట్రిబుల్ ఆర్, డంపింగ్ యార్డ్ పనులను పరిశీలించి అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఈఈపిహెచ్ సంపత్‌రావు, కమిషనర్ ఎస్.సమ్మయ్య, మున్సిపల్ అధికారులు సాంబరాజు, కిషన్‌రావు, వినయ్, సిబ్బంది ప్రతాప్‌రాజు, అనిల్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.



మానకొండూర్ పీహెచ్‌సీలో డీఎంహెచ్‌ఓ తనిఖీ

నవతెలంగాణ - మానకొండూర్ : మానకొండూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని బుధవారం కరీంనగర్ జిల్లా వైద్యాధికారి డాక్టర్ లలితా ఆకస్మిక తనిఖీ చేశారు. ఆసుపత్రి రికార్డులను పరిశీలించారు. సిబ్బంది అందిస్తున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. నిర్దేశించిన లక్ష్యాలను ప్రతి ఒక్కరూ బాధ్యతయుతంగా నిర్వర్తించాలని సూచించారు. అనంతరం చెంజర్ల గ్రామంలో నూతనంగా నిర్మించే ఆరోగ్య ఉపకేంద్రం స్థలాన్ని పరిశీలించారు. భవన నిర్మాణం నిర్దేశించిన గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో మానకొండూర్ పీహెచ్‌సీ వైద్యాధికారి అరెల్లి కిరణ్ కుమార్, సీహెచ్‌ఓ రాజు నాయక్, సిబ్బంది పాల్గొన్నారు.


వివరాలు తెలుసుకుంటున్న డీఎంహెచ్‌ఓ డాక్టర్ లలిత

మెడికో హెల్త్‌కేర్ సంస్థకు అల్ఫోర్స్ విద్యార్థులు ఎంపిక

నవతెలంగాణ - కరీంనగర్ : తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్, నాలెడ్జ్ ఆధ్వర్యంలో మెడికో హెల్త్ కేర్ సర్వీసెస్, టెక్నాలజీస్ సంస్థకు తెలంగాణ వ్యాప్తంగా డిగ్రీ విద్యార్థులకు నిర్వహించిన ఉద్యోగ నియామక ప్రక్రియలో అల్ఫోర్స్ మహిళా డిగ్రీ కళాశాలకు చెందిన 11 మంది విద్యార్థినులు ఎంపికయ్యారని కళాశాల కరస్పాండెంట్ రవీందర్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పుష్పగుచ్ఛం అందజేసి అభినందించారు. ఉత్తమ శిక్షణ, చక్కని ప్రణాళిక, పటిష్ట కార్యాచరణ ద్వారా విద్యార్థులు ఉత్తమ ప్రతిభను ప్రదర్శిస్తూ అనేక పోటీ పరీక్షలతో పాటు ప్రాంగణ నియామకాలలో సులువుగా ఉద్యోగాలకు ఎంపికవుతున్నారని తెలిపారు. అనంతరం విద్యార్థులను టాస్క్ జిల్లా పౌర సంబంధాల మేనేజర్ గంగా ప్రసాద్, కంపెనీ ప్రతినిధి అభిలాష్ బృందం, కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్, వైస్ ప్రిన్సిపాల్ చంద్రశేఖర్ రెడ్డి, టీపీఓ డాక్టర్ విజయలక్ష్మి, అధ్యాపకులు అభినందించారు.



విద్యార్థినులను అభినందిస్తున్న కళాశాల కరస్పాండెంట్

సీడ్ వ్యాపారులపై కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తాం

సింగిల్ విండో అధ్యక్షుడు ఎడవెల్లి కొండల్‌రెడ్డి

నవతెలంగాణ - హుజురాబాద్ : సీడ్ ధాన్యం కొనుగోలులో సీడ్ వ్యాపారాలు రైతులను ఇబ్బంది పెట్టడంపై తగిన చర్యలు తీసుకోవాలని కోరుతూ కరీంనగర్ కలెక్టర్‌కు ఫిర్యాదు చేయనున్నట్లు సహకార సంఘాల సంఘం జిల్లా అధ్యక్షుడు, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు ఎడవెల్లి కొండల్‌రెడ్డి తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో మూడు రెట్లు వరి పంట సాగు విస్తీర్ణం పెరిగిందన్నారు. ధాన్యాన్ని తూర్పారబట్టి ఇచ్చినా సీడ్ వ్యాపారాలు తరుగు పేరుతో నాలుగు ఐదు కిలోలు కట్ చేస్తున్నారని అన్నారు. సీడ్ రైతుల సమస్యను వ్యాపారుల దృష్టికి తీసుకువెళ్లినా పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ రైతులను నిలువు దోపిడీ చేస్తున్నారని వాపోయారు. రైతుల సీడ్ ధాన్యానికి క్వింటాలకు మద్దతు ధర దొడ్డు రకానికి రూ.2300, సన్నాలకు రూ.2500 వరకు తప్పక చెల్లించాలని డిమాండ్ చేశారు. లేకుంటే సదరు సీడ్ వ్యాపారులపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని అన్నారు.

అభివృద్ధి, సంక్షేమమే సీఎం కేసీఆర్ ధ్యేయం

చొప్పదండి ఎమ్మెల్యే సుంకే రవిశంకర్

నవతెలంగాణ - చొప్పదండి

తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమమే ముఖ్యమంత్రి కేసీఆర్ ధ్యేయమని చొప్పదండి ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ అన్నారు. పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మండలంలోని 52 మందికి కళ్యాణలక్ష్మి చెక్కులను బుధవారం ఆయన అందజేసి మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీపీ చిలుక రవీందర్, సింగల్‌విండో చైర్మన్‌లు వెల్మ మల్లారెడ్డి, తిరుపతిరావు, మార్కెట్ చైర్మన్ గడ్డం చుక్కారెడ్డి, వైస్ చైర్మన్ రాజశేఖర్, రవీందర్‌రెడ్డి, చంద్రశేఖర్, శ్రీనివాస్‌గౌడ్, తహసీల్దార్ అంబటి రజిత, ఆర్ఐ అరుణ్ కుమార్ పాల్గొన్నారు.



నల్లగొండలో ఘనంగా విగ్రహ ప్రతిష్ఠ

ఎమ్మెల్యే రసమయి ప్రత్యేక పూజలు

నవతెలంగాణ - తిమ్మాపూర్

మండలంలోని నల్లగొండ గ్రామంలో శ్రీ సీతారామ లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠాపన బుధవారం ఘనంగా నిర్వహించారు. ఉదయం ధ్వజస్తంభం, విగ్రహ ప్రతిష్ఠాపనతో పాటు కుంభప్రోక్షణ చేశారు. స్వామివారి శాంతి కల్యాణం జరిపించారు. మానకొండూర్ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేను శాలువాతో సన్మానించారు. అనంతరం ఆలయకమిటీ చైర్మన్ దన్నమనేని శ్రీనివాసరావు, సర్పంచ్ దన్నమనేని శోభనర్సింగరావు మాట్లాడుతూ.. ఆలయాన్ని ప్రభుత్వం, దాతల సహకారంతో పునర్నిర్మిస్తున్నట్లు చెప్పారు. హైదరాబాద్‌కు చెందిన కన్నబాబు, నవీన్ ఆలయానికి విగ్రహాలను అందజేసినట్లు తెలిపారు. బీఆర్ఎస్ నాయకులు దన్నమనేని నర్సింగరావు, తుమ్మనపెల్లి శ్రీనివాసరావు, దన్నమనేని సురేందర్‌రావు, బెజ్జంకి సొసైటీ చైర్మన్ తన్నీరు శరత్‌రావు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రావుల రమేష్ స్వామిని దర్శించుకొని పూజలు చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ కవ్వంపల్లి పద్మ, ఆలయ కమిటీ సభ్యులు దుర్గం శ్రీనివాస్, పారిపెల్లి రాజిరెడ్డి, మమత, ఈఓ ఉడుతల వెంకన్న పాల్గొన్నారు.



కంటి వెలుగు శిబిరాన్ని సందర్శించిన డిప్యూటీ డీఎంహెచ్‌ఓ



నవతెలంగాణ - జమ్మికుంట : జమ్మికుంట పట్టణం కొత్తపల్లి 19వ వార్డులో కంటి వెలుగు శిబిరాన్ని బుధవారం హుజురాబాద్ డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ చందు సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 26వ తేదీ వరకు శిబిరం కొనసాగుతుందని, 18 సంవత్సరాలు పైబడిన ప్రతి ఒక్కరు కంటి పరీక్షలు చేసుకోవాలని సూచించారు. ఆయనవెంట కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ సాజిద్, డిస్ట్రిక్ట్ హెల్త్ ఎడ్యుకేటర్ పంజాల ప్రతాప్‌గౌడ్, కంటి వెలుగు సిబ్బంది పాల్గొన్నారు.

నవతెలంగాణ 2
పెద్దపల్లి
గురువారం 25 మే 2023

ట్రినిటీ విద్యాసంస్థలు విద్యార్థులను మనోవేదనకు గురి చేస్తున్నాయి

ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు జిల్లాల ప్రశాంత్


జిల్లాల ప్రశాంత్

నవతెలంగాణ-పెద్దపల్లి టౌన్:
పెద్దపల్లి జిల్లా కేంద్రంలో లాభార్జనే ధ్యేయంగా మార్చుకుని వేసవి కాలంలో కూడా ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా ట్రినిటీ పాఠశాలను నడుపుతూ విద్యార్థులను మనోవేదనకు గురి చేస్తున్నారని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు జిల్లాల ప్రశాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల పనితీరు పట్ల విద్యార్థులు మనస్థాపానికి గురవుతూ బట్టి చదువులకు అలవాటు పడుతున్నారని అన్నారు. ప్రభుత్వ విద్యాశాఖ అధికారులు స్పందించకపోవడం సిగ్గుచేటని, ఇప్పటికైనా జిల్లా విద్యాశాఖ అధికారి డీఈఓ వెంటనే స్పందించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా నడుస్తున్న ట్రినిటీ ప్రైవేట్ పాఠశాలపై తనిఖీలు నిర్వహించి లైసెన్సులను రద్దు చేసి కఠిన చర్యలు తీసుకొని విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

బూత్ కమిటీల నిర్మాణంతోనే బహుజన రాజ్యం సాధ్యం : దాసరి ఉష

నవతెలంగాణ-ఓదెల:


పార్టీలోకి ఆహ్వానించిన బీఎస్పీ నియోజకవర్గ ఇంచార్జి దాసరి ఉష

మండలంలోని గోపరపల్లి, గూడెం గ్రామాల్లో యువకులు, మహిళలు పెద్ద ఎత్తున బీఎస్పీలో చేరారు. ఈ సందర్భంగా బీఎస్పీ నియోజక వర్గ ఇంచార్జి దాసరి ఉష పార్టీలో చేరిన వారికి కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా దాసరి ఉష మాట్లాడుతూ, రానున్న ఐదు నెలల్లో అసెంబ్లీ ఎన్నికలు రానున్నందున బూతు స్థాయి నుంచి ప్రతి ఒక్కరూ కష్టపడితే బహుజన రాజ్యం సాధ్యమవుతుందని, దీనికి గాను మండలంలో అన్ని బూత్ కమిటీలను పూర్తి చేయాలని మండల నాయకులకు సూచించారు. కార్యక్రమంలో జిల్లా మహిళా కన్వీనర్ పూరేళ్ల స్వప్న గౌడ్, అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి సాతురి అనిల్, అసెంబ్లీ కోశాధికారి ఎండీ రియాజ్, ఓదెల మండల అధ్యక్షులు పల్లె ప్రశాంత్, బీఎస్పీ మండల నాయకులు కల్యాణం మహేష్, కాసర్ల శ్రీనివాస్, ఎండీ వహీద్, అభిరామ్ తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి చేయూత

నవతెలంగాణ-మంథని:


బియ్యం అందజేస్తున్న మాల మహానాడు సంఘం సభ్యులు

మండలంలోని ఖానాపూర్ గ్రామానికి చెందిన మాల మహానాడు సభ్యులు కే.శే.మద్దికట్ల నారాయణ ఆత్మకు శాంతి చేకూరాలని మాల మహానాడు మంథని ఆధ్వర్యంలో వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేసింది. మృతుని కుటుంబానికి మాల మహానాడు తరపున 50 కేజీల బియ్యాన్ని తమ వంతు సహాయంగా మాల మహానాడు సంఘం సభ్యులు అందజేశారు. ఈ కార్యక్రమంలో అప్పాల పోచ మల్లయ్య, ఎరుకల రమేష్ బాబు, జంజర్ల రాజు, ఎరుకల శేఖర్, జంజర్ల.పెద్దగట్టయ్య, కొప్పూరి వేణు, అర్ల జ్ఞాని, బండారి సమ్మయ్య, నారమళ్ల నరేష్, నారమళ్ల చిన్నయ్య, మాల సోదరులు పాల్గొన్నారు.

అనారోగ్య బాధితులను పరామర్శించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-మంథని:


పరామర్శిస్తున్న ఎమ్మెల్యే శ్రీధర్ బాబు

అనారోగ్యంతో బాధపడుతున్న పలువురిని ఎమ్మెల్యే శ్రీధర్ బాబు పరామర్శించారు. మంథని మండల సింగల్ విండో డైరెక్టర్ రావికంటి సతీష్ తల్లితో పాటు గోదావరిఖనిలో కాంగ్రెస్ పార్టీ రామగుండం కార్పొరేషన్ అధ్యక్షులు బొంతల రాజేష్ ను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం గోదావరిఖనిలో మంథని మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు మంథని రాకేష్ సోదరుడు మంథని సతీష్‌కు ప్రమాదవశాత్తు కాలు తీసివేయగా వారిని పరామర్శించారు. మంథని మండలం ఎక్లాస్‌పూర్ గ్రామానికి చెందిన అనురెడ్డి సంపత్-మంజుల రెడ్డి కూతురు వివాహ వేడుకల్లో శ్రీధర్‌బాబు పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు.

వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలకు ఇసుక లారీల తరలింపు

నవతెలంగాణ-మంథని:


కొనుగోలు కేంద్రానికి తరలిస్తున్న ఆర్టీవో, అధికారులు

ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో లారీల కొరత ఏర్పడడంతో పెద్దపల్లి జిల్లా ఆర్టీవో తమ సిబ్బందితో కొనుగోలు కేంద్రాలకు ఇసుక లారీలను తరలించారు. పెద్దపల్లి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు బుధవారం ఉదయం స్థానిక పెట్రోల్ బంకు వద్ద మంథని పోలీసులు, రైతు సంఘం నాయకులు, పీఏసీఎస్ సిబ్బందితో కలిసి లారీలను నిలిపి వేసి కొనుగోలు కేంద్రాలకు లారీలను తరలించారు.

గ్రామ దేవతల దీవెనలు అందరిపైన ఉండాలి

- బీజేపీ రాష్ట్ర నాయకులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి

నవతెలంగాణ-మంథని:


బొడ్రాయి కార్యక్రమంలో పాల్గొన్న బీజేపీ రాష్ట్ర నాయకులు సునీల్ రెడ్డి

కమాన్‌పూర్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన భూలక్ష్మి, శ్రీలక్ష్మి సహిత గ్రామశిల (బొడ్రాయి) విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం సునిల్ రెడ్డిని స్థానిక బీజేపీ నాయకులు, ప్రజలు, ఉత్సవ కమిటీ సభ్యులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, ఉత్సవ కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రంలో అధికారుల తనిఖీలు

నవతెలంగాణ-మంథని:


తనిఖీ చేస్తున్న విజిలెన్స్, పౌర సరఫరాల శాఖ అధికారులు

మండలంలోని నాగారం గ్రామంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రంలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యల గురించి నాగారం సర్పంచ్ బూడిద మల్లేష్.. రాష్ట్ర పౌర సరఫరాల శాఖ చైర్మన్ సర్దార్ రవీందర్ సింగ్‌కు చరవాణి ద్వారా రైతులు ఎదుర్కొంటున్న సమస్యల పై ఫిర్యాదు చేశారు. వెంటనే స్పందించిన చైర్మన్ విచారణ చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ నేపథ్యంలో బుధవారం వరి కొనుగోలు కేంద్రాన్ని పౌర సరఫరాల శాఖ ఎస్పీ ప్రభాకర్, విజిలెన్స్ అధికారుల బృందం ఆకస్మికంగా తనిఖీ చేశారు. రైతులతో మాట్లాడి... ఫిర్యాదులను స్వీకరించారు. ధాన్యం నుండి తరుగు తీస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మిల్లర్లను హెచ్చరించారు. కార్యక్రమంలో విజిలెన్స్ సీఐఎస్ఐ, పోలీస్ సిబ్బంది, ఫుడ్ ఇన్స్‌పెక్టర్, పంచాయతీ కార్యదర్శి పాల్గొన్నారు.

జక్కుల దామోదర్ రావ్‌కి డాక్టరేట్

నవతెలంగాణ-యైటింక్లైన్ కాలనీ:


జక్కుల దామోదర్ రావు

ఏసియా ఇంటర్నేషనల్ కల్చర్ అకాడమీ వారు సామాజిక సేవ చేస్తూ, పేదవారికి ఎంతో సాయం చేస్తున్న కొండగట్టు దేవస్థానం మాజీ డైరెక్టర్, సౌత్ జోన్ సెస్టో బాల్ చైర్మన్ జక్కుల దామోదర్ రావుకి డాక్టరేట్ ప్రదానం చేయనున్నారు. ఈ అవార్డును తమిళనాడు రాష్ట్రంలోని హూసూరు పట్టణంలో 27 మే రోజు ప్రదానం చేయనున్నారు. ఆర్జీ 3లో ఓసీపీ 1 బేస్ వర్క్ షాప్‌లో ఈపీ ఫిట్టర్‌గా పని చేస్తున్న సింగరేణి కార్మికునికి ఉత్తమ సింగరేణియన్, ఉత్తమ కార్మికుడిగా అవార్డులు తీసుకోవడంతో పాటు డాక్టర్ కూడా రావడం పట్ల తోటి కార్మికులు హర్షం వ్యక్తం చేశారు.

రాజీవ్ గాంధీ ఆన్‌లైన్ క్విజ్ కాంపిటీషన్ పోస్టర్ల ఆవిష్కరణ


పూదరి చంద్రశేఖర్

నవతెలంగాణ-పెద్దపల్లి టౌన్:
హైద్రాబాద్ యూత్ డిక్లరేషన్ స్ఫూర్తిగా రాజీవ్ గాంధీ యూత్ ఆన్‌లైన్ క్విజ్ కాంపిటీషన్ నిర్వహిస్తున్నట్లు యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు పూదరి చంద్రశేఖర్ తెలిపారు. బుధవారం క్విజ్‌కు సంబంధించి వివరాలను చంద్రశేఖర్ విలేకరులకు వెల్లడించారు. యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు శివసేనా రెడ్డి ఆదేశాల మేరకు పోటీలను చేపట్టినట్లు తెలిపారు. 60 మార్కులతో కూడిన ప్రశ్నలకు సమాధానాలు రాయాల్సి ఉంటుందని, నియోజక వర్గాల వారిగా మంచి ప్రతిభ కనబరిచిన 44 మందికి బహుమతులను అందించనున్నట్లు వివరించారు. మొదటి బహుమతి కింద మహిళలకు చార్జింగ్ స్కూటీ, అబ్బాయిలకు ల్యాప్ టాప్, మూడవ బహుమతి ట్యాబ్, ఇతర బహుమతులు ఉంటాయన్నారు. 7661899899 నంబరుకు మిస్ కాల్ ఇచ్చినట్లయితే రిజిస్ట్రేషన్ లింక్ మొబైలుకు వస్తుందని, అందులో వివరాలు నమోదు చేసి 1221 రెఫరల్ కోడ్ ను నమోదు చేయాలని సూచించారు. జూన్ 2న పరీక్ష ఉంటుందని, జూన్ 1లోగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు.

అరువుగా పెట్టిన బంగారాన్ని బీమా ఇన్సూరెన్స్ రూపంలో అందించిన శ్రీరామ్ ఫైనాన్స్

నవతెలంగాణ-పెద్దపల్లి టౌన్:


అందజేస్తున్న శ్రీరామ ఫైనాన్స్ మేనేజర్

పెద్దపల్లి జిల్లాలోని శ్రీరామ్ ఫైనాన్స్‌లో ముత్యాల అశోక్ అనే వ్యక్తి తన అవసరం నిమిత్తం రూ.50 వేల బంగారు ఆభరణాలను తాకట్టు పెట్టి రుణం తీసుకున్నాడు. ఇటీవలే అశోక్ అనారోగ్యంతో మృతి చెందగా, శ్రీరామ్ ఫైనాన్స్ అధికారులు అశోక్ తీసుకున్న రుణానికి ఇన్సూరెన్స్ క్లెయిమ్ చేయించి మృతుని తల్లికి శ్రీరామ్ ఫైనాన్స్ కార్యాలయంలో మేనేజర్ సాయి కుమార్, అశోక్ కుటుంబ సభ్యులకు బంగారు ఆభరణాలు అందజేశారు. ఇన్సూరెన్స్ రావడానికి కృషి చేసిన శ్రీరామ్ ఫైనాన్స్ అధికారులకు మృతుని తల్లి కృతజ్ఞతలు తెలిపారు.

2025 నాటికి టీబీ రహిత జిల్లా సాధనే లక్ష్యం

జిల్లా టీబీ ప్రోగ్రాం అధికారి డాక్టర్ సుధాకర్ రెడ్డి

నవతెలంగాణ-పెద్దపల్లి:
2025 నాటికి పెద్దపల్లి జిల్లా టీబీ రహిత జిల్లాగా తయారు చేయడమే లక్ష్యంగా పని చేస్తున్నామని జిల్లా టీబీ ప్రోగ్రాం అధికారి డాక్టర్ సుధాకర్ రెడ్డి అన్నారు. బుధవారం నిక్షయ్ నివాస్ సందర్భంగా పెద్దపల్లి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్ ఆదేశాలతో జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో హెల్త్ వెల్‌నెస్ సెంటర్లలో టీబీ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా టీబీ ప్రోగ్రాం అధికారి డాక్టర్ సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ.. టీబీ వ్యాధి లక్షణాలయిన రెండు వారాలు మించి తెమడ, దగ్గు, రాత్రి పూట జ్వరం, బరువు తగ్గడం, ఆకలి లేకపోడం వంటి లక్షణాలు ఉన్న వారు సమీప ప్రభుత్వ దవాఖానాలో ఉచితంగా పరీక్షలు చేయించుకోవాలని, వ్యాధిగ్రస్థులకు ప్రభుత్వం ఉచితంగా వైద్యం, మందులు ఇస్తుందని వాటిని వినియోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌టీబీ డాక్టర్ ఎం.సంపత్, టీబీ యూనిట్ పర్యవేక్షకులు దేవ తిరుపతి, సంపత్, ల్యాబ్ సిబ్బంది జీనత్ సహ్రీ, సుజనుద్దిన్, టీబీ సేఫ్ వి.శ్రావణి, జయలక్ష్మి, సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

మే 27న కేశోరాం సిమెంట్ కార్మికులకు లీగల్ లిటరసి క్యాంపు నిర్వహణ

సీనియర్ సివిల్ జడ్జి కం సెక్రటరీ ఎం.అర్జున్

నవతెలంగాణ-పెద్దపల్లి:
మే-27న నిర్వహించే లీగల్ లీటరసి క్యాంపును కేశోరాం సిమెంట్‌లో ఉన్న కార్మికులు సద్వినియోగం చేసుకోవాలని సీనియర్ సివిల్ జడ్జ్ కం సెక్రటరీ ఎం.అర్జున్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. బసంత్ నగర్‌లోని కేశోరాం సిమెంట్ వర్కర్స్ క్లబ్ ప్రాంగణంలో ఈ నెల 27న సాయంత్రం 4 గంటలకు లీగల్ లిటరసీ క్యాంపును ఏర్పాటు చేసామని, ఇందులో కేశోరాం సిమెంట్‌లో ఉన్న కార్మికుల హక్కులు, వారి సమస్యలకు చట్టప్రకారం పరిష్కారం కోసం వారికి సలహా ఇస్తారని.. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సీనియర్ సివిల్ జడ్జ్ కం సెక్రటరీ ఎం.అర్జున్ పేర్కొన్నారు.

రాఘవాపూర్ మట్టి తవ్వకాల్లో అక్రమాలు అవాస్తవం


విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న బొంకూరి కైలాసం

నవతెలంగాణ-పెద్దపల్లి టౌన్:పెద్దపల్లి మండలం రాఘవాపూర్ గ్రామంలో ఇటుక బట్టీలకు తరలి స్తున్న మట్టిపై కొందరు కావాలని అసత్య ప్రచా రాలు చేస్తున్నారని దళిత లేబర్ అసోసి యేషన్ అధ్యక్షుడు బొంకూరి కైలాసం అన్నారు. బుధవారం ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కైలాసం మాట్లాడుతూ, గతంలోనే వే బిల్లులు చెల్లించి నిల్వ చేసుకున్న మట్టిని నిబంధనల మేరకే ఇటుక బట్టీలకు యజమానులు తరలిస్తున్నారని తెలిపారు. ఒకే మట్టికి రెండుసార్లు వే బిల్లిలు చెల్లించడం ఉండదని, అధికారులు సైతం ఇదే విషయాన్ని స్పష్టం చేశారని ధృవీకరించారు. ఈ విషయం తెలియని గ్రామస్తులు మట్టి తరలిస్తున్న వాహనాలను అడ్డుకొని రాద్ధాంతం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. డబ్బుల కోసం ఇటుక బట్టీల యజమానులను బెదిరించడం వల్ల బట్టీల్లో పనిచేసే కార్మికులకు ఉపాధి లేకుండా పోతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో నాయకులు అరికిల్ల లక్ష్మన్, దాసరి కిషన్ తదితరులు పాల్గొన్నారు.

టీబీ వ్యాధిపై అవగాహన సదస్సు

నవతెలంగాణ-జూలపల్లి:


ర్యాలీ నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

నిక్షయ్ దివాస్ కార్యక్రమంలో భాగంగా జూలపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సమీపంలో టీబీ వ్యాధిగ్రస్తులకు అవగాహన సదస్సు నిర్వహించారు. తెలుకుంట పల్లె దావఖానలో అనుమానిత టీబీ లక్షణాలున్న వారి నుండి తెమడ పరీక్షలు తీసుకొని వారికి అవగాహన కల్పించారు. తదుపరి హెల్త్ అండ్ వెల్నెస్ సెంటర్లో టీబీ వ్యాధిపై ర్యాలీ నిర్వహించి రోగులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మండల వైద్యాధికారి సంపత్ రెడ్డి, హెచ్ఓ కలీముద్దీన్, వసంత, వివిధ గ్రామాల ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

మండలంలో బీటీ రోడ్ల పరిశీలన

నవతెలంగాణ-ఓదెల:


పరిశీలించిన ఎంపీ వెంకటేష్ నేత

మండలంలోని కనగర్తి గ్రామంలో బుధవారం ఎంపీ వెంకటేష్ నేత, ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి బీటీ రోడ్డు పనులను పరిశీలించారు. వీరి వెంట మండల అధ్యక్షుడు ఐరెడ్డి వెంకట్ రెడ్డి, సుల్తానాబాద్ మార్కెట్ చైర్మెన్ బుర్ర మౌనిక-శ్రీనివాస్, సర్పంచ్ దామోదర్ రెడ్డి, ఎంపీటీసీ ఆరెల్లి సరోజన-మొండయ్య, సర్పంచ్ పోతుగంటి రాజు, శ్రీనివాస్, బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-సుల్తానాబాద్ రూరల్:


అందజేస్తున్న ఎంపీటీసీ మండల రమేష్

నారాయణపూర్ గ్రామానికి చెందిన గౌడ కులస్థుడు పడాల రమేష్ గత పది సమవత్సరాల నుండి కాలికి అంతుచిక్కని వ్యాధి సోకి ఇబ్బందులు పడుతున్నారు. అతనికి ఒక కుమార్తె, కుమారుడు ఉన్నారు. గతంలోనే వైద్యం కోసం తనకున్న ఆస్తులు, బంగారం అమ్మడంతో పాటు అప్పులు చేసి ఖర్చు చేసినా వ్యాధి నయం కాలేదు. ఇప్పుడు ఆ వ్యాధి మరో కాలితో పాటు శరీరం మొత్తం సోకడంతో వైద్యులు ప్రాణానికే ప్రమాదం అని చెప్పారు. మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌కి వెళ్లడానికి రవాణా ఖర్చులు కూడా లేక ఇబ్బందులు పడుతుండడంతో ... స్థానిక ఎంపీటీసీ మండల రమేష్ సామాజిక మాధ్యమాలు, మీడియా ద్వారా దాతల సాయం కోరారు. దాతలు వెంటనే స్పందించడంతో.. దాతల నుండి సేకరించిన రూ.32,100ను పడాల రమేష్ కుటుంబానికి ఎంపీటీసీ అందజేశారు. ఈ సందర్భంగా పడాల రమేష్ కుటుంబ సభ్యులు, ఎంపీటీసీ మండల రమేష్ దాతలకు కృతజ్ఞతలు తెలిపారు.

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS /ARBITRATION KARIMNAGAR
ARB. No. 338 OF 2021

Between:
KAPIL CHITS (KAKATIYA) PRIVATE LIMITED.,Represented by its Divisional Manager, Ramnagar Branch,
D. Hanumanth Rao S/o Bhoomaiah, age:57years,R/O. KARIMNAGAR, of above Chit fund........ ...Disputant

VERSUS

MOHAMMED MAQBUL & Others
1. MOHAMMED MAQBUL S/o. Azeem, Age: 35Yrs, Occ: M/S Madheena Chicken Center, Korutla,Vemulawada, R/o. H.No: 1-49, Dundrapally, Karimnagar.
4. CHIRRA ANIL S/o. Sayabu, Age: 47Yrs, Occ: Prop. Chirra Anil Tours & Travels, Vemulawada, R/o.H.No: 1-9, Dundrapally, Karimnagar.
5. MANTHENA SANTHOSH REDDY S/o. Rajaiah, Age: 37Yrs, Occ: Vinayaka Borewells, Korutla Road,Vemulawada, R/o. H.No. 2-104, Venkatraopet, Karimnagar ..... Opponents

Take notice that the above dispute is filed against you and others for recovery of money Several times notices were issued to you, But you have failed to receive the same. The above dispute is posted on 07-06-2023 for your appearance On that day you have to appear in person at 11.00 A.M . Before the Deputy Register referred above. Other wise the case will be decided ex-party.

DEPUTY REGISTRAR OF CHITS /ARBITRATION KARIMNAGAR

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS /ARBITRATION KARIMNAGAR
ARB. No. 223 OF 2021

Between:
KAPIL CHITS (KAKATIYA) PRIVATE LIMITED.,Represented by its Divisional Manager, Siricilla Branch,D. Hanumanth Rao S/o Bhoomaiah, age:57years,
R/O. KARIMNAGAR, of above Chit fund ....Disputant

VERSUS

BANDARI SRINIVAS & Others
5. Samala Sampath S/o. Mallaiah Age: 36years, Occ: Car Mechanic, Spare Parts & Other Business, R/o. H.no. 11-7-1, Sundaraiah Nagar, Siricilla, Rajanna Siricilla. .... Opponents

Take notice that the above dispute is filed against you and others for recovery of money Several times notices were issued to you, But you have failed to receive the same. The above dispute is posted on 07-06-2023 for your appearance On that day you have to appear in person at 11.00 A.M . Before the Deputy Register referred above. Other wise the case will be decided ex-party.

DEPUTY REGISTRAR OF CHITS /ARBITRATION KARIMNAGAR

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS /ARBITRATION KARIMNAGAR
ARB. No. 196 OF 2021

Between:
KAPIL CHITS (KAKATIYA) PRIVATE LIMITED.,Represented by its Divisional Manager, Karimnagar-9 Branch,
D. Hanumanth Rao S/o Bhoomaiah, age:57years, R/O. KARIMNAGAR, of above Chit fund. ....Disputant

VERSUS

KESHETTY KASHAIAH & Others
2. BONGANI BHOOMAIAH S/o. Parsharam Age: 48years, Occ: House Property, R/o. H.no. 8-3-491/2/1, Near Hanuman Temple, Back Side Of Godowns, Bhagath Nagar, Karimnagar.
4. KESHETTI RAMESH S/o. Bhadraiah Age: 48years, Occ: Sri Raja Rajeshwara Fertilizers, R/o. H.no. 10-3-278/1,
Flat No. 105, Adarsha Apartments, Chaitanyapuri, Karimnagar. .... Opponents

Take notice that the above dispute is filed against you and others for recovery of money Several times notices were issued to you, But you have failed to receive the same. The above dispute is posted on 07-06-2023 for your appearance On that day you have to appear in person at 11.00 A.M . Before the Deputy Register referred above. Other wise the case will be decided ex-party.

DEPUTY REGISTRAR OF CHITS /ARBITRATION KARIMNAGAR

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS /ARBITRATION KARIMNAGAR
ARB. No. 336 OF 2021

Between:
KAPIL CHITS (KAKATIYA) PRIVATE LIMITED.,Represented by its Divisional Manager, Ramnagar Branch,D. Hanumanth Rao S/o Bhoomaiah, age:57years,R/O. KARIMNAGAR, of above Chit fund. ....Disputant

VERSUS

MOHAMMED MAQBUL & Others
1. MOHAMMED MAQBUL S/o. Azeem, Age: 35Yrs, Occ: M/S Madhina Chicken Center, Korutla, Vemulawada,
R/o. H.No: 1-49, Dundrapally, Karimnagar.
4. CHIRRA ANIL S/o. Sayabu, Age: 47Yrs, Occ: Prop. Chirra Anil Tours & Travels, Vemulawada, R/o. H.No: 1-9,
Dundrapally, Karimnagar. .... Opponents

Take notice that the above dispute is filed against you and others for recovery of money Several times notices were issued to you, But you have failed to receive the same. Theabove dispute is posted on 07-06-2023 for your appearance On that day you have to appear in person at 11.00 A.M . Before the Deputy Register referred above. Other wise the case will be decided ex-party.

DEPUTY REGISTRAR OF CHITS /ARBITRATION KARIMNAGAR

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS /ARBITRATION KARIMNAGAR
ARB. No. 213 OF 2021

Between:
KAPIL CHITS (KAKATIYA) PRIVATE LIMITED., Represented by its Divisional Manager, Siricilla Branch,
D. Hanumanth Rao S/o Bhoomaiah, age:57years, R/O. KARIMNAGAR, of above Chit fund ....Disputant

VERSUS

SAMALA SAMPATH & Others
1. Samala Sampath S/o. Mallaiah Age: 37years, Occ: Income From Car Mechanic, R/o. H.no. 11-7-1, Sundaraiah Nagar, Siricilla. .... Opponents

Take notice that the above dispute is filed against you and others for recovery of money Several times notices were issued to you, But you have failed to receive the same. The above dispute is posted on 07-06-2023 for your appearance On that day you have to appear in person at 11.00 A.M . Before the Deputy Register referred above. Other wise the case will be decided ex-party.

DEPUTY REGISTRAR OF CHITS /ARBITRATION KARIMNAGAR

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS /ARBITRATION KARIMNAGAR
ARB. No. 188 OF 2020

Between:
KAPIL CHITS (KAKATIYA) PRIVATE LIMITED.,Represented by its Divisional Manager, MANKAMMATHOTA Branch,
D. Hanumanth Rao S/o Bhoomaiah, age:57years,R/O. KARIMNAGAR, of above Chit fund. ....Disputant

VERSUS

GADAMALLA VENKATESH & Others
1. GADAMALLA VENKATESH, S/o. Mallaiah, Age: 32Yrs, Occ: Police Constable AR Platoon-1,R/o. H.No. 1-1-199, Medharwada, Karimnagar.
2. SANTI NARSAIAH, S/o. Swamy, Age: 50Yrs, Occ: Police Constable Head, (AR), R/o. H.No. Vill:Khadergudem, Mdl: Manakondur, Karimnagar.
3. POLAVENI PRADEEP, S/o. Narsaiah, Age: 30Yrs, Occ: Sri Laxmi Enterprises In Karimnagar, R/o. H.No.4-92/1, Saraswathinagar, Theegalag untapally, Karimnagar ..... Opponents

Take notice that the above dispute is filed against you and others for recovery of money Several times notices were issued to you, But you have failed to receive the same. The above dispute is posted on 07-06-2023 for your appearance On that day you have to appear in person at 11.00 A.M . Before the Deputy Register referred above. Other wise the case will be decided ex-party.

DEPUTY REGISTRAR OF CHITS /ARBITRATION KARIMNAGAR

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS /ARBITRATION KARIMNAGAR
ARB. No. 227 OF 2021

Between:
KAPIL CHITS (KAKATIYA) PRIVATE LIMITED.,Represented by its Divisional Manager, Korutla Branch,D. Hanumanth Rao S/o Bhoomaiah, age:57years,
R/O. KARIMNAGAR, of above Chit fund ....Disputant

VERSUS

RAGI CHANDRA SHEKAR & Others
2. Nalla Bhoomaiah S/o. Gangaram Age: 55years, Occ: Gazetted HM, Govt. High School,Khanapur, R/o. H.no. 5-83, Mohanraopet, Mdl: Korutla, Dist: Jagtial.
4. Guggilla Venkatesh S/o. Brahmaiah Age: 30years, Occ: Prop: M/s. Sri Virat Jewellery Works, Mochi Bazar, Jagtial, R/o. H.no. 6-2-15/3/A, New Beeraiah Temple, Hanuman Wada, Jagtial.
5. Thummanapalli Srinivas S/o. Ramaswami Age: 48years, Occ: Gold Smith Works, Market Back Side, Jagtial, R/o. H.no. 6-3-13, Pochamma Wada, Jagtial ..... Opponents

Take notice that the above dispute is filed against you and others for recovery of money Several times notices were issued to you, But you have failed to receive the same. The above dispute is posted on 07-06-2023 for your appearance On that day you have to appear in person at 11.00 A.M . Before the Deputy Register referred above. Other wise the case will be decided ex-party.

DEPUTY REGISTRAR OF CHITS /ARBITRATION KARIMNAGAR

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS /ARBITRATION KARIMNAGAR
ARB. No. 206 OF 2021

Between:
KAPIL CHITS (KAKATIYA) PRIVATE LIMITED.,Represented by its Divisional Manager, Suryanagar Branch,D. Hanumanth Rao S/o Bhoomaiah, age:57years,R/O. KARIMNAGAR, of above Chit fund. ....Disputant

VERSUS

TELUKUNTA RAVINDER CHARY & Others
1. Telukunta Ravinder Chary, S/o. Brahmaiah, Age: 41years, Occ: LIC Agent, R/o. H.No: 2-10-381/A, Jyothi Nagar, Karimnagar.
2. Katukuri Satyanarayana Reddy, S/o. Veera Reddy, Age: 30years, Occ: Thought Images & Flex Printing, R/o. H.No: 4-92 Varikolu, Karimnagar ..... Opponents

Take notice that the above dispute is filed against you and others for recovery of money Several times notices were issued to you, But you have failed to receive the same. The above dispute is posted on 07-06-2023 for your appearance On that day you have to appear in person at 11.00 A.M . Before the Deputy Register referred above. Other wise the case will be decided ex-party.

DEPUTY REGISTRAR OF CHITS /ARBITRATION KARIMNAGAR

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS /ARBITRATION KARIMNAGAR
ARB. No. 112 OF 2019

Between:
KAPIL CHITS (KAKATIYA) PRIVATE LIMITED.,Represented by its Divisional Manager, GANDHI ROAD Branch,
D. Hanumanth Rao S/o Bhoomaiah, age:57years,R/O. KARIMNAGAR, of above Chit fund. ....Disputant

VERSUS

REGALLA SRIKANTH & Others
1. REGALLA SRIKANTH S/o. Suresh Age: 30 Years, Occ: M/s. Mahesh Traders Partner, M/s. Maruthi Trades
Of Reliance General Insurance, Opp: Mahendra Show Room, Karimnagar, R/o. H.No. 8-5-313, Laxminagar,Karimnagar.
2. GOVARDHANA SRIDHER PRASAD S/o. Narayana Age: 57 Years, Occ: Asst Engineer, PIU Sub-Division,Eturnagaram, Warangal, R/o. H.No. 4-97/2, Subhash Road, Gopalpur, Hanamkonda, Dist: Warangal.
7. REGALLA SURESH S/o. Jaggaiah Age: 45 Years, R/o. H.No. 8-5-313, Laxminagar, Karimnagar ..... Opponents

Take notice that the above dispute is filed against you and others for recovery of money Several times notices were issued to you, But you have failed to receive the same. The above dispute is posted on 07-06-2023 for your appearance On that day you have to appear in person at 11.00 A.M . Before the Deputy Register referred above. Other wise the case will be decided ex-party.

DEPUTY REGISTRAR OF CHITS /ARBITRATION KARIMNAGAR

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS /ARBITRATION KARIMNAGAR
ARB. No. 350 OF 2021

Between:
KAPIL CHITS (KAKATIYA) PRIVATE LIMITED.,Represented by its Divisional Manager, Gandhi Road Branch,
D. Hanumanth Rao S/o Bhoomaiah, age:57years,R/O. KARIMNAGAR, of above Chit fund. ....Disputant

VERSUS

MEKALA CHARLES & Others
4. GADDI SWAMYNATH, S/o. Narsaiah, Age: 35Yrs, Occ: Sridevi Photo &Vedio Photo Graphy, R/o. H.No: 8-6-
266/1, Krishnanagar, Godavarikhani, Peddapally.
5. DAMODARI SWAMI, S/o. Shankaraiah, Age: 32Yrs, Occ: M/S. Varahi Online Services, Peddapally, R/o.H.No: 1-33, Bandampally, Peddapally .. Opponents

Take notice that the above dispute is filed against you and others for recovery of money Several times notices were issued to you, But you have failed to receive the same. The above dispute is posted on 07-06-2023 for your appearance On that day you have to appear in person at 11.00 A.M . Before the Deputy Register referred above. Other wise the case will be decided ex-party.

DEPUTY REGISTRAR OF CHITS /ARBITRATION KARIMNAGAR

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS /ARBITRATION KARIMNAGAR
ARB. No. 1542 OF 2021

Between:
KAPIL CHITS (KAKATIYA) PRIVATE LIMITED.,Represented by its Divisional Manager, Karimnagar-I Branch,
D. Hanumanth Rao S/o Bhoomaiah, age:57years,R/O. KARIMNAGAR, of above Chit fund ....Disputant

VERSUS

NARESH RAKAM & Others
1. NARESH RAKAM, S/o. Rajaiah, Aged about: 30years, Occ: Tractor Works, R/o. H.NO 2-25, KODURUPAKA, BOINPALLY MDL, SIRICILLA, TELANGANA.
2. LAXMAIAH ELLANDULA, S/O DURGAIAH E, Aged about 43 years, Occ: Vro Moodapally, R/o. HNO 0, KOLKAPETA, BOINPALLY, RAJANNA SRCL, TELANGANA.
3. SUHASINI MUTHYALA, D/O SWAMIDAS, Aged about 55 years, Occ: S.G.T. Gps Hanuman Road, R/o. HNO 6-5-77, GANDHI ROAD, KARIMNAGAR, KARIMNAGAR, TELANGANA.
4. ABDUL RAZZAK MOHD, S/O ABDULWAHEED, Aged About 26 Years, Occ: M.N.O. Govt, R/o. HNO 1-29, BOINPALLY, RAJANNASICL, KARIMNAGAR, TELANGANA ..... Opponents

Take notice that the above dispute is filed against you and others for recovery of money Several times notices were issued to you, But you have failed to receive the same. The above dispute is posted on 07-06-2023 for your appearance On that day you have to appear in person at 11.00 A.M . Before the Deputy Register referred above. Other wise the case will be decided ex-party.

DEPUTY REGISTRAR OF CHITS /ARBITRATION KARIMNAGAR

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS /ARBITRATION KARIMNAGAR
ARB. No. 22 OF 2020

Between:
KAPIL CHITS (KAKATIYA) PRIVATE LIMITED.,Represented by its Divisional Manager, KARIMNAGAR-I Branch,
D. Hanumanth Rao S/o Bhoomaiah, age:57years,R/O. KARIMNAGAR, of above Chit fund... ....Disputant

VERSUS

MD. YAKUB & Others
3. ABDUL KHADER S/o. Shaik Imam Age: 43years, Occ: Linemen Driver, NPDC Of TS, R/o. H.no. LIG-1-7,Housing Board Colony, Karimnagar.
4. CHENDATI SOMESHWAR S/o. Uppalaiah Age: 45years, Occ: Police Constable, R/o. H.no. 5-7-449,
Housing Board Colony, Karimnagar. .... Opponents

Take notice that the above dispute is filed against you and others for recovery of money Several times notices were issued to you, But you have failed to receive the same. The above dispute is posted on 07-06-2023 for your appearance On that day you have to appear in person at 11.00 A.M . Before the Deputy Register referred above. Other wise the case will be decided ex-party.

DEPUTY REGISTRAR OF CHITS /ARBITRATION KARIMNAGAR

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS /ARBITRATION KARIMNAGAR
ARB. No. 226 OF 2020

Between:
KAPIL CHITS (KAKATIYA) PRIVATE LIMITED.,Represented by its Divisional Manager, KARIMNAGAR-9 Branch,
D. Hanumanth Rao S/o Bhoomaiah, age:57years,R/O. KARIMNAGAR, of above Chit fund. ....Disputant

VERSUS

RACHAKONDA SANTHOSH KUMAR & Others
1. RACHAKONDA SANTHOSH KUMAR, S/o. Venkateshwar Rao, Age: 32Yrs, Occ: PrivateEmployee, R/o. H.No. 7-2-868, Mankammathota, Karimnagar. .... Opponents

Take notice that the above dispute is filed against you and others for recovery of money Several times notices were issued to you, But you have failed to receive the same. The above dispute is posted on 07-06-2023 for your appearance On that day you have to appear in person at 11.00 A.M . Before the Deputy Register referred above. Other wise the case will be decided ex-party.

DEPUTY REGISTRAR OF CHITS /ARBITRATION KARIMNAGAR

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS /ARBITRATION KARIMNAGAR
ARB. No. 198 OF 2021

Between:
KAPIL CHITS (KAKATIYA) PRIVATE LIMITED.,Represented by its Divisional Manager, Karimnagar-9 Branch,
D. Hanumanth Rao S/o Bhoomaiah, age:57years,R/O. KARIMNAGAR, of above Chit fund ....Disputant

VERSUS

CHIKATLA MONDAIAH & Others
1. CHIKATLA MONDAIAH, S/o. Mallaiah Age: 66Yrs, Occ: Sub Contractor Business, R/o. H.No. 2-60,
Padmashaliwada, Odela, Karimnagar.
3. THUDI KARTHIK, S/o. Rama Swamy, Age: 35Yrs, Occ: Police Constable, PS Kalva Srirampur, R/o.H.No: 1-121/1,Thenuguwada, Madaka Odela, Karimnagar.
4. DHADI KANCHANA, D/o. Rangaiah, Age: 56Yrs, Occ: Shiva Auto Stores At Godhavarikhani, R/o. H.No: 6-1-49, Srinagar Colony, Karimnagar. .... Opponents

Take notice that the above dispute is filed against you and others for recovery of money Several times notices were issued to you, But you have failed to receive the same. The above dispute is posted on 07-06-2023 for your appearance On that day you have to appear in person at 11.00 A.M . Before the Deputy Register referred above. Other wise the case will be decided ex-party.

DEPUTY REGISTRAR OF CHITS / ARBITRATION KARIMNAGAR

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS /ARBITRATION KARIMNAGAR
ARB. No. 21 OF 2020

Between:
KAPIL CHITS (KAKATIYA) PRIVATE LIMITED.,Represented by its Divisional Manager, KARIMNAGAR-I Branch,
D. Hanumanth Rao S/o Bhoomaiah, age:57years,R/O. KARIMNAGAR, of above Chit fund ....Disputant

VERSUS

ZAREENA & Others
4. ABDUL KHADER S/o. Shaik Imam Age:43years, Occ: LMD, NPDCL ADE/Dist./store Karimnagar, R/o.H.no. LIG1-7, Housing Board Colony, Karimnagar.
5. MOHAMMED JAHANGEER S/o. Nazeer Age: 51years, Occ: Line Inspector, AAE/OP/Town,Karimnagar, R/o. H.no. 6-2-2-319, Hussainpura, Karimnagar. New H.no. 6-3-195, Hussainpura,Karimnagar. .... Opponents

Take notice that the above dispute is filed against you and others for recovery of money Several times notices were issued to you, But you have failed to receive the same. The above dispute is posted on 07-06-2023 for your appearance On that day you have to appear in person at 11.00 A.M . Before the Deputy Register referred above. Other wise the case will be decided ex-party.

DEPUTY REGISTRAR OF CHITS /ARBITRATION KARIMNAGAR

నవతెలంగాణ 3
రాజన్న సిరిసిల్ల
గురువారం 25 మే 2023

నేరాల నియంత్రణకై 'మీకోసం పోలీస్'

- నకిలీ విత్తనాలు విక్రయిస్తే కేసులు
- సమస్యాత్మక ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు
- నవతెలంగాణతో సీఐ కిరణ్‌కుమార్ ముఖాముఖి


సీఐ కిరణ్‌కుమార్

నవతెలంగాణ - చందుర్తి :
నేరాల అదుపుకోసం 'మీకోసం పోలీస్' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, నకిలీ విత్తనాలు నియంత్రణకు ఫెర్టిలైజర్ దుకాణాలపై ప్రత్యేక నిఘా పెట్టామని, ఎవరైనా విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ కిరణ్‌కుమార్ తెలిపారు. సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి సీసీ కెమెరాలను ఏర్పాటు చేస్తున్నామని పలు అంశాలను నవతెలంగాణతో ముచ్చటించారు.

నవతెలంగాణ : నకిలీ విత్తనాల నియంత్రణకు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?

సీఐ కిరణ్‌కుమార్ : సర్కిల్ పరిధిలో కొనరావుపేట, చందుర్తి, రుద్రంగి మండలాల పరిధిలో విత్తనాల దుకాణాలలో తనిఖీలు చేపడుతున్నాం. ఎరువుల షాపులపై ప్రత్యేక నిఘా పెట్టాం. ఎవరైనా నకిలీ విత్తనాలు విక్రయిస్తే కేసులు పెడతాం.

నవతెలంగాణ : యువత వ్యసనాలకు బానిసవుతున్నారు. గంజాయి గుప్పుమంటోంది. అరికట్టేందుకు ఎలాంటి చర్యలు తీసుకుంటారు..

సీఐ : గతంలో ఇక్కడ ఎక్కువ మంది గంజాయి విక్రయిస్తున్న ఘటనలు ఉన్నాయి. కొందరిపై కేసులు నమోదు చేశాం. ఈ మధ్య కాలంలో లింగంపేట, కొనరావుపేట మండల పరిధిలో నాగారంలో గంజాయి విక్రయిస్తున్న ఐదుగురిని అరెస్ట్‌చేసి రిమాండ్ చేశాం. నిజామాబాద్ గ్రామంలో కూడా హోటల్ నడుపుతున్న వ్యక్తిపై కేసు నమోదు చేశాం.

నవతెలంగాణ : నేరాల నియంత్రణపై ఎలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు?

సీఐ : మూడు మండలాల్లో 'మీకోసం పోలీస్' అనే కార్యక్రమంతో బాల్య వివాహాలు, బాల కార్మికులతో పనులు, గల్ఫ్ నకిలీ ఏజెంట్ల మోసం, గొడవలతో హత్యలు చోటుచేసుకుండా తదితర అంశాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ భరోసా ఇస్తున్నాం.

నవతెలంగాణ : గతంలో ఇక్కడే ఎస్ఐగా పనిచేశారు. నాటికి నేటికి పరిస్థితులు ఎలా ఉన్నాయి.

సీఐ : గతంలో ఇక్కడ నేరాల సంఖ్య ఎక్కువగా ఉండేది. ఇప్పుడు ఎలాంటి అవాఛనీయ ఘటనలు జరగకుండా ఎప్పటికప్పుడు సిబ్బందిని అప్రమత్తం చేస్తున్నాం. సమస్యాత్మకంగా ఉన్నా గ్రామాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి నిరంతరం పర్యవేక్షిస్తున్నాం. దీనితోపాటు నిఘా కూడా పెంచడం, ప్రజల నుంచి కూడా పోలీసులకు మద్దతు పెరగడంతో నేరాలను అదుపుచేస్తున్నాం. అయితే సైబర్ నేరాల పట్ల ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉంది.



సమావేశంలో మాట్లాడుతున్న పాలడుగు సుధాకర్

మున్సిపల్ కార్మికులకు రూ.21వేల వేతనం అమలు చేయాలి

- కార్మికులు సమస్యల పరిష్కారానికి పోరాటాలకు సిద్ధం కావాలి
- మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు సుధాకర్ డిమాండ్

నవతెలంగాణ - సిరిసిల్ల :
మున్సిపల్ కార్మికులకు రూ.21వేల వేతనం ఇవ్వాలని, మున్సిపల్ కార్మికులు తమ సమస్యలు పరిష్కారం కోసం పోరాటాలకు సిద్దం కావాలని మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు సుధాకర్ పిలుపునిచ్చారు. బుధవారం సిఐటియు రాజన్న సిరిసిల్ల జిల్లా మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా కమిటీ సమావేశం నెహ్రూ నగర్ లోని ఆర్ఎంపి భవన్ లో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు సుధాకర్ హాజరై మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులకు పక్క రాష్ట్రం ఆంధ్ర ప్రదేశ్‌లో ఇస్తున్న మాదిరిగా కనీస వేతనం రూ.21వేలు ఇవ్వాలని, ప్రమాద బీమా రూ.20లక్షలు వర్తింపజేయాలని, పీఎఫ్ పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని, కార్మికులకు పనిభారం తగ్గించాలని, అధికారుల వేధింపులను అరికట్టాలని డిమాండ్ చేశారు. ఈ డిమాండ్ల పరిష్కారం కోసం మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో పోరాట కార్యాచరణను రూపొందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో జిల్లాలోని సిరిసిల్ల వేములవాడ మున్సిపల్ లలో పనిచేస్తున్న కార్మికులందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి కోడం రమణ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు మూషం రమేష్, యూనియన్ జిల్లా అధ్యక్షులు కాసారపు శంకర్, జిల్లా కార్యదర్శి గుర్రం అశోక్, సిరిసిల్ల మున్సిపల్ అధ్యక్షులు సుల్తాన్ నరసయ్య, మున్సిపల్ కార్యదర్శి పందుల మల్లేశం, సిరిసిల్ల - వేములవాడ మున్సిపల్‌ల నుంచి యూనియన్ నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

ఆయిల్ పామ్ తోటలపై రైతులు మొగ్గు చూపాలి


అవగాహన కల్పిస్తున్న అధికారులు

నవతెలంగాణ - ఇల్లంతకుంట : పామ్ ఆయిల్ సాగు విస్తరణపై రైతులు అవగాహన పెంచుకోవాలని వ్యవసాయ అధికారి మోదుల్లా సురేష్‌రెడ్డి సూచించారు. మండల కేంద్రంలో ఉన్న క్లస్టర్ రైతు వేదికలో బుధవారం ఏర్పాటు చేసిన పామ్ ఆయిల్ తోటల అవగాహన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఆయిల్ పామ్ సాగు పద్ధతులు, సబ్సిడీ వివరాలను ఉద్యానవనశాఖ అధికారి స్రవంతి, ప్రీ యూనిక్(ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్ సిరిసిల్ల జిల్లా ఏరియా మేనేజర్ సతీష్ వివరించారు. ఆయిల్ పామ్ సాగు చేసిన రైతును సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏఈవో గంగ, రైతులు భూపతిరెడ్డి, రవి పాల్గొన్నారు.

పెద్దమ్మ పెద్దిరాజుల జాతరలో మాజీ విప్


అమ్మ వారిని దర్శించుకున్న అరెపల్లె మోహన్

నవతెలంగాణ - ఇల్లంతకుంట : మండలంలోని వల్లంపట్ల గ్రామంలో నూతనంగా వెలసిన శ్రీ పెద్దమ్మ పెద్దిరాజుల ప్రతిష్ఠ, కల్యాణ మహోత్సవంలో మానకొండూర్ మాజీ ఎంఎల్ఏ, విప్ ఆరెపల్లి మోహన్ బుధవారం పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారి దయ గ్రామ ప్రజలపై ఉండాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కేతిరెడ్డి అనసూయ వెంకటనర్సింహారెడ్డి, ముదిరాజ్ సంఘం గ్రామ అధ్యక్షులు కర్లరవి, జాగిరి రమేష్‌గౌడ్, అల్లాడి రఘు, ముదిరాజ్ కులస్తులు పాల్గొన్నారు.

పేదింటి పెండ్లికి బీటీఆర్ ఫౌండేషన్ సాయం


మంచాల వితరణ

నవతెలంగాణ - ఇల్లంతకుంట : మండలంలోని రామోజీపేట గ్రామం లోని నిరుపేద కుటుంబమైన బస్వారాజు శ్రీను - వెంకటవ్వ కుమార్తె మానస - రమేష్ గార్ల వివాహానికి బీటీఆర్ ఫౌండేషన్ రూ.10వేల విలువ గల టేకు మంచాలను బుధవారం అందించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ఉపాధ్యక్షులు బొల్లారం ప్రసన్న, కార్యదర్శి దండవేణి రజినీకాంత్, చొప్పరి వంశీ, బిళ్లవేణి ప్రశాంత్, చిక్కుడు శ్రీను, చింతమడక రాజు, పయ్యావుల బాలయ్య, బత్తిని స్వామి, కోమటిరెడ్డి అనిల్, ఎల్లయ్య, కనుకయ్య, రాజు, అనిల్ పాల్గొని నూతన వధువరులను ఆశీర్వదించినారు.

వీవోఏల సమ్మెకు కాంగ్రెస్ అధ్యక్షుని మద్దతు


మద్దతు తెలిపిన జిల్లా అధ్యక్షుడు

నవతెలంగాణ - ఇల్లంతకుంట : మండల కేంద్రంలో గత కొద్ది రోజులుగా సమ్మె చేస్తున్న ఐకేపీ వీవోఏలకు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు కవ్వంపెల్లి సత్య నారాయణ బుధవారం సంఘీభావం తెలిపారు. ఉద్యోగులకు మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిరు ఉద్యోగులను ప్రభుత్వం చిన్న చూపు చూస్తుందన్నారు. చాలీ చాలని గౌరవ వేతనంతో పని చేస్తున్న వారిపై ప్రభుత్వం కక్ష గట్టిందన్నారు. ప్రభుత్వం వెంటనే వారి డిమాండ్లను నెరవేర్చాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఒగ్గు రమేష్, దామోదర్, వీవోఏలు ఉన్నారు.

ముదిరాజ్‌ల కుల దైవం పెద్దమ్మ- పెద్దిరాజులు

ఎమ్మెల్యే రసమయి బాలకిషన్


ఎమ్మెల్యే ను సన్మానిస్తున్న ముదిరాజులు

నవతెలంగాణ - ఇల్లంతకుంట:
ముదిరాజ్‌ల ఆరాధ్య దైవం పెద్దమ్మ -పెద్దిరాజులని స్థానిక ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ అన్నారు. వల్లంపట్ల గ్రామంలో బుధవారం జరిగిన పెద్దమ్మ-పెద్దిరాజుల విగ్రహ ప్రతిష్ఠా, ఉత్సవ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయనను ముదిరాజ్ కులస్తులు శాలువాతో సత్కరించారు. అనంతరం గ్రామంలో నూతనంగా నిర్మించిన ముదిరాజ్ సంఘ భావనాన్ని ప్రారంభించారు. గ్రామంలో అర్హులైన నాలుగు కుటుంబాలకు కల్యాణలక్ష్మి చెక్కులను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అన్ని కులాలకు ఆదర్శంగా ఉంటూ సంక్షేమ పథకాలు అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కేతిరెడ్డి అనసూర్య నర్సింహారెడ్డి, జెడ్పీవైస్ ఛైర్మెన్ వేణు, ఎంపీపీ ఊట్కూరు రమణారెడ్డి, వైస్ ఎంపీపీ శ్రీనాథ్‌గౌడ్, ఎంపీటీసీ స్రవంతి రమేష్ గౌడ్, జంగిటి రమేష్, కర్ల రవి, రాజు, తిరుపతి, మధు, మల్లయ్య, ప్రజాప్రతినిధులు, ముదిరాజ్ కులస్తులు పాల్గొన్నారు .

రైతులను ఇబ్బందులకు గురి చేయవద్దు


రైస్ మిల్‌ని తనిఖీ చేసిన జడ్పీ వైస్ చైర్మన్

నవతెలంగాణ - ఇల్లంతకుంట :
రైతులను ఇబ్బందులకు గురి చేస్తే మిల్లు యజమానులపై చర్యలు తప్పవని జడ్పీ వైస్ చైర్మన్ వేణు, ఎంపీపీ రమణారెడ్డి అన్నారు. రహీంఖాన్‌పేట గ్రామంలో రైస్ మిల్‌ను, గోదాంలను బుధవారం పరిశీలించారు. మిల్లర్ల యజమానులతో, అధికారులతో మాట్లాడుతూ.. మండలంలో సెంటర్ల నుంచి త్వరగా వడ్లను కాలీ చేయాలని, రైతులను ఇబ్బంది పెట్టవద్ద న్నారు. రానున్న రోజుల్లో ప్రారంభమవుతాయాన్నరు. ఈ కార్యక్రమంలో డీఎస్‌వో జితేందర్‌రెడ్డి, డీఎం జితేందర్ ప్రసాద్, ఫ్యాక్స్ చైర్మెన్ రొండ్ల తిరుపతిరెడ్డి, ఏఎంసీ చైర్మెన్ మామిడి సంజీవ్, వైస్ ఎంపీపీ సుధగోని శ్రీనాథ్ గౌడ్, రైస్ మిల్ యజమానులు పాల్గొన్నారు .


రాస్తారోకో చేస్తున్న రైతులు

ధాన్యం తరలించాలని రోడ్డెక్కిన రైతులు

నవతెలంగాణ - ఇల్లంతకుంట : మండలంలోని వెంకట్రావుపల్లె గ్రామంలో ధాన్యం తరలించడానికి లారీలు రాక పోవడంతో బుధవారం రైతులు రోడ్డెక్కారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నెల రోజులుగా ధాన్యం తూకం వేయకుండా కాలయాపన చేస్తున్నారని ఆగ్రహం చెందారు. తూకం వేసిన ధాన్యాన్ని సకాలంలో మిల్లుకు తరలించడంలోనూ తీవ్ర జాప్యం జరుగుతోందని రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. లారీలు రాక తూకం వేసిన ధాన్యం బస్తాలు ఎండకు ఎండి వానకు నానుతున్నాయని వాపోయారు. లారీ డ్రైవర్లు ఒక బస్తాకు రూ.2చొప్పున వసూలు చేస్తున్నారని, మరోవైపు బస్తాకు 2నుంచి 3 కిలోలు అధిక తూకం వేస్తున్నారని తెలిపారు. తూకం వేసిన ధాన్యం బస్తాలు రోజుల తరబడి కేంద్రాల్లో ఉండడం వల్ల తరుగు వస్తోందన్నారు. మండుటెండలో ప్రధాన రహదారిపె గంట పాటు ధర్నా చేయడంతో పెద్దఎత్తున ట్రాఫిక్ స్తంభించింది. స్థానిక ఏఎస్సై మోతీరాం తన సిబ్బందితో వచ్చి సదరు సెంటరుకు రోజువారీగా లారీలు పంపిస్తామని హామీ ఇవ్వడంతో ధర్నాను విరమించారు.

అంజన్నను దర్శించుకున్న జడ్పీ వైస్ చైర్మెన్

నవతెలంగాణ -మేడిపల్లి


అంజన్న ఆలయంలోజడ్పీ వైస్‌చైర్మెన్

జగిత్యాల జడ్పీ వైస్ చైర్మెన్ హరిచరణ్‌రావు జన్మదిన సందర్భంగా కొండగట్టు ఆంజనేయస్వామిని ఆయన దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా వేద పండితులు స్వాగతం పలికి, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆయన వెంట బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు సత్తిరెడ్డి, జిల్లా సర్పంచుల ఫోరం ఉపాధ్యక్షుడు వంగ వెంకటేశం, ఏఎంసీ చైర్మన్ ఉద`యగిరి రమ్య ఆదిరెడ్డి, కేడీసీసీ డైరెక్టర్ రమేష్, పార్టీ మాజీ మండల అధ్యక్షుడు అంకం విజయసాగర్, సర్పంచులు సంపత్ కుమార్, అభిలాష్, కాచర్ల సురేష్ నాయకులు అనిల్‌గౌడ్, చిట్ల రమణతో పాటు తదితర పాల్గొన్నారు.

జన్మదినం సందర్భంగా వృద్ధులకు అన్నదానం

నవతెలంగాణ-మల్లాపూర్


అన్నదానం చేస్తున్న సతీష్

మండలంలోని రేగుంట నివేదిత వృద్ధాశ్రమంలో బిఆర్ఎస్ యూత్ మండల అధ్య క్షుడు మేకల సతీష్ జన్మదినం సందర్భంగా వృద్ధులకు అన్నదాన కార్యక్రమాన్ని బుధవారం చేపట్టారు. ఈ సందర్భంగా సతీష్ మాట్లాడుతూ.. జన్మదిన సందర్భంగా యువకులు విలాసాల పేరుతో డబ్బులు వథా చేయొద్దని అన్నారు. సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. మెట్‌పల్లి పట్టణంలో బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో సతీష్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు సతీష్‌కు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విజయ్, రఘు, శ్రవణ్, చందు, చిరు, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

గ్రామదేవతల విగ్రహాల ప్రతిష్టాపన

నవతెలంగాణ-మల్లాపూర్


పాల్గొన్న గ్రామస్తులు

మండలంలోని కొత్తదామంపెల్లి గ్రామంలో గ్రామ పెద్దల కమిటీ ఆధ్వర్యంలో గ్రామ దేవతల విగ్రహాలను పున ప్రతిష్టాపన బుధవారం చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామ మహిళలు గ్రామ దేవతలకు బోనాలు కార్యక్రమం చేపట్టారు. గ్రామానికి చెందిన నిరుపేద యువతి రాజేశ్వరి వివా హానికి చెన్నమనేని శ్రీనివాసరావు రూ.20వేల నగదుతో సారే అందజేశారు. అనంతరం గ్రామంలోని బొడ్డు రాయికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కాటిపెల్లి సరోజన ఆదిరెడ్డి, సర్పంచ్ సరిత కమలాకర్, బీజేపీ నాయకులు సురభి నవీన్‌కుమార్ పాల్గొన్నారు.

విగ్రహ ప్రతిష్టాపనలో పాల్గొన్న ఎమ్మెల్యే

నవతెలంగాణ-జగిత్యాలటౌన్

జగిత్యాలరూరల్ మండలం అంతర్గాం గ్రామంలో ఒడ్డేర కాలనీ గుట్టపై శ్రీ సీతా రామచంద్రస్వామి, లక్ష్మణస్వామి, హనుమాన్ యంత్ర, విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ పాల్గొన్నారు. అనంతరం ప్రత్యేక పూజలు చేసి, అన్నదాన కార్యక్రమంలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ రాజేశంగౌడ్, సీనియర్ నాయకులు, మాజీ జెడ్పీటీసీ జితేందర్‌రావు, గ్రామ,మండల నాయకులు, తదితరులు ఉన్నారు.

ఇండ్లు లేని వారికి ప్రభుత్వ స్థలం ఇవ్వాలి

సిపిఐ రాష్ట్ర నాయకులు చాడ వెంకటరెడ్డి

నవతెలంగాణ-కోరుట్ల


మాట్లాడుతున్న చాడ వెంకట్

పట్టణంలోని పూలే అంబేద్కర్ నగర్‌లో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో 45 రోజులుగా నిర్వహిస్తున్న పోరాటానికి సీపీఐ రాష్ట్ర నాయకులు చాడ వెంకట్ రెడ్డి బుధవారం మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 58వ జీవో ప్రకారం ఇల్లు లేని ప్రతి నిరుపేదలకు రాష్ట్ర ప్రభుత్వం రూ.5 లక్షలు, కేంద్ర ప్రభుత్వం రూ.10 లక్షలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి వెన్నెమ్ సురేష్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు శివనాథ్, సీపీఐ(ఎం) జిల్లా కన్వీనర్ జి. తిరుపతి నాయక్, పోరాట కమిటీ సభ్యులు రజియా సుల్తానా, చిలుక ఉమా, మొబీనా బేగం తదితరులు పాల్గొన్నారు.

సబ్సీడీపై జనుము, జీలుగు పంపిణీ

నవతెలంగాణ-మల్యాల


విత్తనాలు పంపిణీ చేస్తున్న పీఏసీఎస్ చైర్మెన్

మల్యాల మండలంలోని నూకపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం (సింగిల్ విండో) ఆధ్వర్యంలో రైతులకు సబ్సీడీపై జనుము, జీలుగు బుధవారం పంపిణీ చేశారు. భూసారం పెంపొందిం చడానికి ఉపయోగపడే జనుము, జీలుగు విత్తనాల బస్తాలను పీఏసీఎస్ చైర్మెన్ బోయిన్‌పల్లి మధుసూదన్‌రావు రైతులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఈవో ప్రశాంత్, సీఈవో అనిల్ రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

మేడిపల్లి నూతన ఎస్సైగా చిరంజీవి

నవతెలంగాణ- మేడిపల్లి



మేడిపల్లి మండల పోలీస్ స్టేషన్ నూతన ఎస్సైగా ఎం. చిరంజీవి బదిలీలలో భాగంగా జగిత్యాల డివిజన్ పరిధిలో నుంచి మెట్‌పల్లి డివిజన్ పరిధిలోని మేడిపల్లికి మల్యాల మండలం నుంచి బదిలీలో భాగంగా వచ్చారు. ఇక్కడ పని చేసిన ఎస్ఐ సిహెచ్ సుధీర్‌రావు జగిత్యాల విఆర్ కు బదిలీ అయ్యారు.

రాష్ట్ర స్థాయి బాస్కెట్ బాల్ పోటీలకు విద్యార్థి ఎంపిక

నవతెలంగాణ-జగిత్యాల

జగిత్యాల జిల్లాలోని ధరూర్‌కు చెందిన ప్రముఖ విద్యాసంస్థ మౌంట్ కార్మెల్ పాఠశాల చెందిన కొక్కు మణికంఠ బాస్కెట్బాల్ అండర్ 16 విభాగంలో ఉమ్మడి జిల్లా స్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి పోటీలకు ఎంపిక అయ్యారని పాఠశాల ప్రిన్సిపల్ జ్యోతి తెలిపారు. ఈనెల 25 నుంచి 27 వరకు సూర్యాపేటలో జరిగే ఈ పోటీల్లో విద్యార్థి పాల్గొంటారన్నారు.

కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి


ప్రారంభిస్తున్న సింగిల్ విండో చైర్మెన్

నవతెలంగాణ-పెగడపల్లి:ప్రతి ఒక్కరూ కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలని పెగడపల్లి సింగిల్ విండో చైర్మన్ ఓరుగంటి రమణారావు అన్నారు. మండల పరిధిలోని రాంభద్రునిపల్లి గ్రామంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని సర్పంచ్ కోరుకంటి రాజేశ్వర్‌రావుతో కలిసి సింగిల్ విండో చైర్మన్ రమణారావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు రాజేశ్వర్ రావు, ఎంపీటీసీ మందపల్లి అంజయ్య, నంచర్ల సింగిల్ విండో చైర్మన్ మంత్రి వేణుగోపాల్, రైతుబంధు సమితి మండల అధ్యక్షుడు ఉప్పుగండ్ల నరేందర్‌రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ నగావత్ తిరుపతి నాయక్, ఉప సర్పంచ్ గంగాధర్‌గౌడ్, ఉపసర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు రాజశేఖర్‌గౌడ్, బిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి బండి వెంకన్న, క్యాంపు మెడికల్ ఆఫీసర్ అనూష, సిహెచ్ఓ మహేందర్‌రెడ్డి, హెల్త్ సూపర్‌వైజర్ జయశీల, హెల్త్ అసిస్టెంట్ శ్రీకాంత రెడ్డి, కొమురయ్య, పరుశురాం పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ మండల ఇన్‌చార్జిగా ప్రమోద్

నవతెలంగాణ-కోరుట్ల



పట్టణంలో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పీ మండల ముఖ్య కార్యకర్తల సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జిల్లా కో కన్వీనర్ బలవంతుల సురేష్, ఎంఎస్పీ కోరుట్ల నియోజకవర్గ ఇన్‌చార్జి మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు గ్రామ నిర్మాణంలో పార్టీ మండల ఇన్‌చార్జిగా బంగారి ప్రమోద్‌ను నియమించినట్టు తెలిపారు. అనంతరం ఆయనను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల నియోజకవర్గ ఇన్‌చార్జి ఎంఎస్పి బొనగిరి కిషన్, బంగారి లోషన్, దినేష్, వెంకటేష్, గడ్డెగరి రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలి

- **టీడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు**

నవతెలంగాణ-జగిత్యాలటౌన్


దీక్షలో పాల్గొన్న జర్నలిస్టులు


మాట్లాడుతున్న ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి

జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) జిల్లాశాఖ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ఆర్డీవో కార్యాలయం ఎదుట రిలే నిరాహార దీక్ష బుధవారం చేపట్టారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే జర్నలిస్టులందరికీ ఇండ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. దీక్ష శిబిరాన్ని బీజేపీ నాయకులు డాక్టర్ శైలేందర్‌రెడ్డి సందర్శించి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జర్నలిస్టుల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలన్నారు. ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా పని చేస్తున్న పాత్రికేయుల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమైనదని ఆరోపించారు. ఈ దీక్షలో జిల్లా అధ్యక్షుడు ఏన్ జయపాల్, కార్యదర్శి వెంకటరమణ, జాతీయ కౌన్సిల్ సభ్యులు జీవన్‌రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సంజీవరాజు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కిషన్ రెడ్డిలతో పాటు పలువురు జర్నలిస్టు నాయకులు గుర్రం చంద్రశేఖర్, శ్రీనివాస్, లింగారెడ్డి, అక్కినపల్లి బాబు, కాంతారావు, లక్ష్మణ్, మేన్నెని శ్రీనివాసరావు, ఆర్ శ్రీనివాస్, గణేష్, గొనె గంగాధర్ తదితరులతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన 60 మంది జర్నలిస్టులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ మేనిఫెస్టోలో జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు

జర్నలిస్టుల సమస్యలు తన దృష్టికి తీసుకువస్తే కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టి తొలి యేడాదిలో ఇళ్లతో పాటు ఇతర సమస్యలను పరిష్కారం చూపేందుకు కృషి చేస్తామని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి పేర్కొన్నారు. జగిత్యాల టీడబ్ల్యూజేఎఫ్ జర్నలిస్ట్ చేపట్టిన దీక్ష శిబిరాన్ని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, పిసిసి సభ్యుడు గిరి నాగ భూషణం, ఆర్గనైజింగ్ సెక్రెటరీ బండ శంకర్‌తో కలిసి సందర్శించి జర్నలిస్టులకు సంఘీ భావం తెలిపారు.

జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా విలేకర్లందరికీ ప్రభుత్వం ఇండ్ల స్థలాలు ఇవ్వాలని టీబీసీజేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు, తెలంగాణ పెన్షనర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. జర్నలిస్టుల దీక్ష శిబిరాన్ని ఆయన సందర్శించి, వారికి మద్దతు తెలిపారు.

రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి

- **జగిత్యాల కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష**

నవతెలంగాణ-జగిత్యాల



సమావేశంలో పాల్గొన్న కలెక్టర్ యాస్మిన్‌భాష

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలని జగిత్యాల కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా సమీకృత సముదాయాల భవనంలోని సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్లు బి.ఎస్.లత, మంద మకరంద, ఎస్పీ భాస్కర్‌తో కలిసి తెలంగాణ రాష్ట్ర ఆవరణ దినోత్సవ సందర్భంగా జిల్లా అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జూన్ 2 రాష్ట్ర అవతరణ దినోత్సవం ఉదయం 8 గంటల వరకు కార్యాలయాలలో పతాకావిష్కరణ ముగిం చుకుని రావాలని అధికారులకు సూచించారు. గ్రామ పంచాయతీలలో సర్పంచులు, మున్సిపాలిటిలో చైర్మన్లు పతాకావిష్కరణ చేయాలని కలెక్టర్ సూచించారు. తెలంగాణ రాష్ట్రం వచ్చినప్పటి నుండి ఇప్పటి వరకు జరిగిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రగతి నివేదికను సందేశం రూపంలో తయారు చేయాలని అధికారులను ఆదేశించారు.

జూన్ 2 న వేడుకలు ప్రారంభం
జూన్ 3న తెలంగాణ రైతు దినోత్సవం
జూన్ 4న సురక్షా దినోత్సవం (రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయి కార్యక్రమాలు)
జూన్ 5న తెలంగాణ విద్యుత్ విజయోత్సవం
జూన్ 6న తెలంగాణ పారిశ్రామిక ప్రగతి ఉత్సవం
జూన్ 7న సాగునీటి దినోత్సవం
జూన్ 8న ఊరూరా చెరువుల పండుగ
జూన్ 9న తెలంగాణ సంక్షేమ సంబురాలు
జూన్ 10న తెలంగాణ సుపరిపాలన దినోత్సవం (పరిపాలన సంస్కరణలు, ఫలితాలు)
జూన్ 11.న తెలంగాణ సాహిత్య దినోత్సవం (రాష్ట్ర స్థాయిలో, జిల్లా స్థాయిలో కవి సమ్మేళనాలు)
జూన్ 12న : తెలంగాణ రన్
జూన్ 13న తెలంగాణ మహిళా సంక్షేమ దినోత్సవం
జూన్ 14న తెలంగాణ వైద్యారోగ్య దినోత్సవం
జూన్ 15న తెలంగాణ పల్లె ప్రగతి దినోత్సవం
జూన్ 16న తెలంగాణ పట్టణ ప్రగతి దినోత్సవం
జూన్ 17న శనివారం : తెలంగాణ గిరిజనోత్సవం
జూన్ 18న తెలంగాణ మంచి నీళ్ళ పండుగ
జూన్ 19న తెలంగాణ హరితోత్సవం
జూన్ 20న తెలంగాణ విద్యాదినోత్సవం
జూన్ 21న తెలంగాణ ఆధ్యాత్మిక దినోత్సవం
జూన్ 22న అమరుల సంస్మరణ

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు బి.ఎస్.లత, మంద మకరంద, ఎస్పి భాస్కర్, ఆర్డీఓలు వినోద్ కుమార్, మాధవి, జిల్లా అధికారులు, వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

బీరయ్య పట్నాలకు హాజరైన ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి

నవతెలంగాణ- పెగడపల్లి


పాల్గొన్న ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి

పెగడపల్లి మండల పరిధిలోని దోమల కుంట గ్రామంలో నిర్వహిస్తున్న బీరయ్య పట్నాలకు బుధవారం కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌తో కలిసి మాజీ మంత్రి పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారి వెంట మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఒరుగల శ్రీనివాస్, జగిత్యాల క్లబ్ ప్రదాన కార్యదర్శి దయాల శంకర్, మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు బండారి శ్రీనివాస్, ప్రధాని కార్యదర్శి చాట్ల విజయభాస్కర్,సింగిల్ విండో డైరెక్టర్ తోట మల్లేశం, మాజీ సర్పంచ్ లక్ష్మీ రాజాం, ఎస్సీ సెల్ మండల చాట్ల ప్రశాంత్, యూత్ కాంగ్రెస్‌టౌన్ అధ్యక్షుడు వడ్లూరి ప్రవీణ్ కుమార్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ ఉపకులాల హక్కుల కోసం పోరాడుదాం

- **ఎస్సీ ఉపకులాల హక్కుల పోరాట సమితి ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్**

నవతెలంగాణ-జగిత్యాలటౌన్

ఎస్సీ 57 ఉపకులాలకు విద్యా, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో తీరని అన్యాయం జరుగుతోందని కోల్పోతున్న హక్కులను సాధించుకోవడానికి అందరూ ఏకం కావాలని ఎస్సీ ఉపకులాల హక్కుల పోరాట సమితి ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి మల్యాల శ్రీనివాస్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. స్వాతంత్ర్యం వచ్చి 75 ఏండ్లు పూర్తి అవుతున్నా కుల ధృవీకరణ పత్రానికి నోచుకోవడం లేదన్నారు. ఎస్సీ ఉపకులాలైన గోసంగి, మోచి, బెగరి, బుడిగజంగం, బెడ జంగం, మాలదాసరి, మాదిగ దాసరి, చిందు, హోలియ దాసరి, దక్కలి వంటి ఇతర ఉపకులాలన్నిటిని ఏకతాటిపై తెచ్చి జగిత్యాల జిల్లా కేంద్రంలో బహిరంగ సభకు నిర్వహిస్తామని శ్రీనివాస్ పేర్కొన్నారు. ఎస్సీ ఉపకులల్లోని మేధావులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు, కులస్తులు తమ పేర్లను 93478 37932, 7075071928 నెంబర్లలో సంప్రదించి నమోదు చేసుకోవాలని మల్యాల శ్రీనివాస్ కోరారు.

జిల్లాలో పలువురు ఎస్సైల బదిలీ

నవతెలంగాణ-జగిత్యాల టౌన్ :

జిల్లాలో వివిధ పోలీస్ స్టేషన్లలో విధులు నిర్వర్తిస్తున్న ఏడుగురు ఎస్సైలను ట్రాన్స్ ఫర్ చేస్తూ జిల్లా ఎస్పీ భాస్కర్ ఉత్తర్వులు జారీ చేశారు. మల్యాల ఎస్సైగా విధులు నిర్వర్తిస్తున్న ఎం.చిరంజీవిని మేడిపల్లి పీఎస్‌కు, బుగ్గారం ఎస్సైగా విధులు నిర్వర్తిస్తున్న టి.అశోక్‌ను మల్యాల పిఎస్‌కు, మెట్‌పల్లి, సీసీఎస్ ఎస్సైగా విధులు నిర్వర్తిస్తున్న ఎన్. సధాకర్‌ను జగిత్యాల రూరల్ పీఎస్‌కు, సీసీఎస్ జగిత్యాల ఎస్ఐగా విధులు నిర్వర్తిస్తున్న ఎస్. సందీప్‌ను బుగ్గారం పీఎస్‌కు, బీర్‌పూర్ ఎస్సైగా విధులు నిర్వర్తిస్తున్న టి.అజయ్‌ను రాయికల్ పీఎస్‌కు బదిలీ చేశారు. మేడిపల్లి ఎస్ఐగా ఉన్న సుధీర్ రావు, రాయికల్ ఎస్సైలుగా ఉన్న కిరణ్‌లను జగిత్యాల వీఆర్‌కు బదిలీ చేశారు.

ఈనెల 28న బిఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం

పార్టీ మండల అధ్యక్షుడు లోక మల్లారెడ్డి

నవతెలంగాణ-పెగడపల్లి


మాట్లాడుతున్న మండల అధ్యక్షుడు మల్లారెడ్డి

ఈనెల 28న నిర్వహించే ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు లోక మల్లారెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో రాష్ట్ర సంక్షేమశాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆదేశాల మేరకు మండల బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం మండల అధ్యక్షుడు సొల్లేటి సంతోష్ అధ్యక్షతన యూత్ ముఖ్య కార్యకర్తలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ మండల అధ్యక్షులు లోక మల్లారెడ్డి మాట్లాడుతూ ఈనెల 28న పెగడపల్లిలో నిర్వహించే ఆత్మీయ సమ్మేళనం సభకు యువకులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సర్పంచ్ మెరుగు శ్రీనివాస్, యూత్ మండల అధ్యక్షుడు సొల్లేటి సంతోష్,డైరెక్టర్ పెద్ది రమేష్, ప్రధాన కార్యదర్శి రాజశేఖర్‌గౌడ్, ఉపాధ్యక్షుడు మనోహర్, శ్రీనివాస్, అరుణ్, మహేష్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతీ రైతు భూసార పరీక్షలు చేయించాలి

నవతెలంగాణ-ఇబ్రహీంపట్నం


మట్టిని పరీక్షిస్తున్న జిల్లా మేనేజర్

ప్రతి రైతు తమ పొలంలో భూసార పరీక్షలను చేయించుకొని మొతా దుకు అనుగుణంగా ఎరువులను వాడుకోవాలని ఇఫ్కో సంస్థ జగిత్యాల జిల్లా మేనేజర్ శ్రీధర్ అన్నారు. ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో బుధవారం సింగిల్ విండో ఆధ్వర్యంలో ఇఫ్కో సంస్థ భూసార పరీక్ష నమూనా సేకరణపై రైతులకు అవగాహనా సధస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఇఫ్కో సంస్థ జగిత్యాల జిల్లా మేనజర్ శ్రీధర్ మాట్లాడుతూ మట్టి నమూనా ఎలా సేకరించాలని, భూసారా పరీక్షల ప్రాముఖ్యత గురించి రైతులకి తెలిపారు. రైతులు రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించి సేంద్రియ ఎరువుల వాడకంపై దృష్టి సారించాలన్నారు. పంట మార్పిడి విధానాన్ని అవాలంభించచలని అన్నారు. ఆధునిక సాంకేతిక వ్యవసాయ సాగు విధానంలో భాగంగా లిక్విడ్ రూపంలో వచ్చిన నానో డీఏపీ ఎరువులను పంటలపై పిచికారి చేసి వాడడం ద్వారా అధిక లాభాలు సాధించవచ్చన్నారు. వ్యవ సాయంలో ఎప్పటికప్పుడు వస్తున్న నూతన శాస్త్ర సాంకేతిక విధానాలను అనుసరిస్తూ పంటల సాగులో రైతులు మెలకువలు పాటించాలన్నారు. ఇఫ్కో సంస్థ రైతులకి ఉచిత భూసారా పరీక్షలు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో సిబ్బంది. ఇబ్రహీంపట్నం సభ్యులు. రైతులు పాల్గొన్నారు.

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS /ARBITRATION KARIMNAGAR
ARB. No. 1540 OF 2021

Between:
KAPIL CHITS (KAKATIYA) PRIVATE LIMITED.,Represented by its Divisional Manager, Jagtial Branch,D. Hanumanth Rao S/o Bhoomaiah, age:57years, R/O. KARIMNAGAR, of above Chit fund ....Disputant

VERSUS

NARENDER KOMIRE & Others
1. NARENDER KOMIRE, S/o. Chandraiah, aged about: 36years, Occ: Maths Lecturer Shanti Jr. College Nearl Old Bustand Jagtial, R/o. H.NO. 3-54/2, MUSKANIPET, Mdl. Ellanthakunta, Dist. Rajanna Siricilla, TELANGANA.
2. MADHU NAINI, S/O. RAJESHAM, Aged About 41 Years, Occ: Single Window Operator In Canara Bank Jagtial, R/o. HNO 2-14, VALLAMPATLA, ELLANTHAKUNTA, Dist. Rajanna Siricilla, TELANGANA ..... Opponents

Take notice that the above dispute is filed against you and others for recovery of money Several times notices were issued to you, But you have failed to receive the same. The above dispute is posted on 07-06-2023 for your appearance On that day you have to appear in person at 11.00 A.M . Before the Deputy Register referred above. Other wise the case will be decided ex-party.

DEPUTY REGISTRAR OF CHITS /ARBITRATION KARIMNAGAR

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS /ARBITRATION KARIMNAGAR
ARB. No. 1162 OF 2021

Between:
KAPIL CHITS (KAKATIYA) PRIVATE LIMITED.,Represented by its Divisional Manager, Mankammathota Branch, D. Hanumanth Rao S/o Bhoomaiah, age:57years,R/O. KARIMNAGAR, of above Chit fund ....Disputant

VERSUS

POTTAREDDY VISWANADHA REDDY & Others
2. Badugu Shekar Rao S/o. Sambashva Rao, Age: 45Yrs, Occ: Dy.SE (SMMC) RGM-III Area, R/o. NC 65, Suryanagar, Godhavarikani. .... Opponents

Take notice that the above dispute is filed against you and others for recovery of money Several times notices were issued to you, But you have failed to receive the same. The above dispute is posted on 07-06-2023 for your appearance On that day you have to appear in person at 11.00 A.M . Before the Deputy Register referred above. Other wise the case will be decided ex-party.

DEPUTY REGISTRAR OF CHITS /ARBITRATION KARIMNAGAR

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS /ARBITRATION KARIMNAGAR
ARB. No. 1537 OF 2021

Between:
KAPIL CHITS (KAKATIYA) PRIVATE LIMITED.,Represented by its Divisional Manager, Siricilla Branch,D. Hanumanth Rao S/o Bhoomaiah, age:57years, R/O. KARIMNAGAR, of above Chit fund ....Disputant

VERSUS

EEGA LAXMAN & Others
2. Dusa Venkatesh S/o. Sudharshan Age: 31years, Occ: Rishik Sai Kiranam, Siricilla, R/o. H.no. 1-2-11/1, Ambika Nagar, Siricilla, Dist: Rajanna Siricilla.
7. Jakkani Srinivas S/o. Bhoomaiah Age: 47years, Occ: Durga Bhavani Handlooms, Siricilla, R/o. H.no. 6-6-83,Subhash Nagar, Siricilla, Dist: Rajanna Siricilla. .... Opponents

Take notice that the above dispute is filed against you and others for recovery of money Several times notices were issued to you, But you have failed to receive the same. The above dispute is posted on 07-06-2023 for your appearance On that day you have to appear in person at 11.00 A.M . Before the Deputy Register referred above. Other wise the case will be decided ex-party.

DEPUTY REGISTRAR OF CHITS /ARBITRATION KARIMNAGAR

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS /ARBITRATION KARIMNAGAR
ARB. No. 1160 OF 2021

Between:
KAPIL CHITS (KAKATIYA) PRIVATE LIMITED.,Represented by its Divisional Manager, Mankammathota Branch, D. Hanumanth Rao S/o Bhoomaiah, age:57years,R/O. KARIMNAGAR, of above Chit fund ....Disputant

VERSUS

MATHANGI GATTAIAH & Others
2. Pusala Jayarada, D/o.Ramamurthy, W/o.Venkateshwara Chary, Age: 45Yrs, Occ: S.G.T, UPS Katnapally,R/o. H.No: 10-53/10/7/B7, Vijaynagar colony, Bommakal, Karimnagar. .... Opponents

Take notice that the above dispute is filed against you and others for recovery of money Several times notices were issued to you, But you have failed to receive the same. The above dispute is posted on 07-06-2023 for your appearance On that day you have to appear in person at 11.00 A.M . Before the Deputy Register referred above. Other wise the case will be decided ex-party.

DEPUTY REGISTRAR OF CHITS /ARBITRATION KARIMNAGAR

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS /ARBITRATION KARIMNAGAR
ARB. No. 1163 OF 2021

Between:
KAPIL CHITS (KAKATIYA) PRIVATE LIMITED.,Represented by its Divisional Manager, Mankammathota Branch, D. Hanumanth Rao S/o Bhoomaiah, age:57years,R/O. KARIMNAGAR, of above Chit fund ....Disputant

VERSUS

VARAHALA RAVINDER & Others
1. Varahala Ravinder S/o. Venkata Chary, Age: 52years, Occ: Buildig Material Supply, R/o. H.No. 8-3-186,Bhagath Nagar, Karimnagar
3. Mangilipelli Sudhakar S/o. Padmaiah, Age: 46years, Occ: Electrical Shop, R/o. H.no. 7-2-150/A,Mankammathota, Karimnagar.
4. Pitta Madhukar S/o. Ranganayakulu, Age: 54years, Occ: Asst Technical Officer, LMD Colony, R/o. H.No.9-1-193/C, Bhagath Nagar, Karimnagar. .... Opponents

Take notice that the above dispute is filed against you and others for recovery of money Several times notices were issued to you, But you have failed to receive the same. The above dispute is posted on 07-06-2023 for your appearance On that day you have to appear in person at 11.00 A.M . Before the Deputy Register referred above. Other wise the case will be decided ex-party.

DEPUTY REGISTRAR OF CHITS /ARBITRATION KARIMNAGAR

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS /ARBITRATION KARIMNAGAR
ARB. No. 1150 OF 2021

Between:
KAPIL CHITS (KAKATIYA) PRIVATE LIMITED.,Represented by its Divisional Manager, Mankammathota Branch, D. Hanumanth Rao S/o Bhoomaiah, age:57years,R/O. KARIMNAGAR, of above Chit fund ....Disputant

VERSUS

LANKA SHANKARAIAH & Others
2. Sadaiah Dommati, S/o.Mallaiah, aged about 40 years, Occ: Guard-goods Ramagundam, R/o. H.No 2-24, Addakuntapalli, Appannapeta, Peddapally, Telangana.
3. Narender Pulluri, S/o.Peddulu, aged about 40 years, Occ: Track Mntr-3 Peddapally, R/o. H.NO 2-54, Addagullapally, Appannapta, Peddapally, Telangana.
4. Kishan Jadi, S/o.Laxmaiah, aged about 36 years, Occ: Jr.Asst Ts Npdcl Jagtial, R/o. H.NO 2-70/3A,Mogulpur, Karimnagar, Karimnagar, Telangana. .... Opponents

Take notice that the above dispute is filed against you and others for recovery of money Several times notices were issued to you, But you have failed to receive the same. The above dispute is posted on 07-06-2023 for your appearance On that day you have to appear in person at 11.00 A.M . Before the Deputy Register referred above. Other wise the case will be decided ex-party.

DEPUTY REGISTRAR OF CHITS /ARBITRATION KARIMNAGAR

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS /ARBITRATION KARIMNAGAR
ARB. No. 1536 OF 2021

Between:
KAPIL CHITS (KAKATIYA) PRIVATE LIMITED.,Represented by its Divisional Manager, Korutla Branch,D. Hanumanth Rao S/o Bhoomaiah, age:57years, R/O. KARIMNAGAR, of above Chit fund ....Disputant

VERSUS

SYED ANIS & Others
1. Syed Anis S/o. Yousuf Age: 44years, Occ: Prop: Ayesha All In One Selections, Chaitanya Nagar, Metpally,R/o. H.no. 1-3-395, Muslimpura, Metpally, Dist: Karimnagar.
2. Mohammed Khaja Pasha S/o. Moosa Age: 51years, Occ: SK Beedi Company, Korutla, R/o. H.no. 6-3-13,Bendapalli, Korutla, Dist: Jagtial.
3. Mohammad Nisar Ahammad S/o. Abdul Raheem Age: 46years, Occ: Prop: Nishar Kiranam, Korutla, R/o.H.no. 1-1-325/A, Rahmathpura, Korutla, Dist: Jagtial.
4. Mohammad Ashraf Ali S/o. Akbar Ali Age: 44years, Occ: Sales & Parchesing Tobaco & Beedi Leaves,Jagtial, R/o. H.no. 5-4-171/1, Khazipura, Jagtial, Dist: Jagtial.
5. Gurram Gangadhar S/o. Chandraiah Age: 52years, Occ: Prop: Venkatalaxmi Battery Shop, Jagtial, R/o. H.no.5-71/2, Govindpalle, Jagtial, Dist: Jagtial. .... Opponents

Take notice that the above dispute is filed against you and others for recovery of money Several times notices were issued to you, But you have failed to receive the same. The above dispute is posted on 07-06-2023 for your appearance On that day you have to appear in person at 11.00 A.M . Before the Deputy Register referred above. Other wise the case will be decided ex-party.

DEPUTY REGISTRAR OF CHITS /ARBITRATION KARIMNAGAR

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS /ARBITRATION KARIMNAGAR
ARB. No. 1147 OF 2021

Between:
KAPIL CHITS (KAKATIYA) PRIVATE LIMITED.,Represented by its Divisional Manager, Gandhi Road Branch, D. Hanumanth Rao S/o Bhoomaiah, age:57years,R/O. KARIMNAGAR, of above Chit fund. ....Disputant

VERSUS

PANDUGA RAMESH & Others
2. Deekonda Bhupathi, S/o. Jagannatham, Age: 48Yrs, Occ: Attender Asst. Social Welfare Office, R/o.Bejjanki, Siddipet.
3. Rachakonda Laxmi, W/o. Chandraiah, Age: 53Yrs, Occ: Cook, Govt BSW Boys Ananda Nilayam,Peddapally, R/o. H.No. 7-115/D1, Sulthanabad, Peddapally. .... Opponents

Take notice that the above dispute is filed against you and others for recovery of money Several times notices were issued to you, But you have failed to receive the same. The above dispute is posted on 07-06-2023 for your appearance On that day you have to appear in person at 11.00 A.M . Before the Deputy Register referred above. Other wise the case will be decided ex-party.

DEPUTY REGISTRAR OF CHITS /ARBITRATION KARIMNAGAR

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS /ARBITRATION KARIMNAGAR
ARB. No. 1070 OF 2021

Between:
KAPIL CHITS (KAKATIYA) PRIVATE LIMITED.,Represented by its Divisional Manager, Suryanagar Branch,D. Hanumanth Rao S/o Bhoomaiah, age:57years, R/O. KARIMNAGAR, of above Chit fund ....Disputant

VERSUS

KURA PRASHANTH REDDY & Others
1. Kura Prashanth Reddy, S/o. Sanjeeva Reddy, Age: 31years, Occ: Car Rents Taken, Karimnagar, R/o.H.No: 4-138/1, Gandhinagar, Kothapally, Karimnagar,
3. Eppakayala Venu Gopal, S/o. Yadagiri, Age: 50years, Occ: Srinidhi Medical & General Store, R/o. H.No:9-1-207/1, Bagathnagar, Karimnagar,
4. Valla Damodar Reddy, S/o. Malla Reddy, Age: 47years, Occ: Sai Tours & Travels, R/o. H.No: 1-62/1,Maredupally, Munjampally, Karimnagar, ... Opponents

Take notice that the above dispute is filed against you and others for recovery of money Several times notices were issued to you, But you have failed to receive the same. The above dispute is posted on 07-06-2023 for your appearance On that day you have to appear in person at 11.00 A.M . Before the Deputy Register referred above. Other wise the case will be decided ex-party.

DEPUTY REGISTRAR OF CHITS /ARBITRATION KARIMNAGAR

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS /ARBITRATION KARIMNAGAR
ARB. No. 1097 OF 2021

Between:
KAPIL CHITS (KAKATIYA) PRIVATE LIMITED.,Represented by its Divisional Manager, Rampur Branch, D. Hanumanth Rao S/o Bhoomaiah, age:57years,R/O. KARIMNAGAR, of above Chit fund ....Disputant

VERSUS

KANDUKURI SWETHA & Others
3. Kotagiri Ramu S/o. Brahmaiah Age: 36years, Occ: Prop: M/s. Nalla Pochamma Wines, R/o. H.no. 6-1-627, Ashok Nagar, Karimnagar.
4. Kannuri Naresh S/o. Laxmikantham Age: 37years, Occ: Prop: M/s. Keshapatnam Wines, R/o. H.no. 13-142, Super Bazar, Huzurabad, Karimnagar.
5. Rangu Rajendra Prasad S/o. Dasharatham Age: 33years, Occ: M/s. RR Jewellery Works, Thilak Road, Karimnagar, R/o. Kanukula, Sulthanabad, Peddapally.
7. Kannuri Uma Maheshwar S/o. Veera Brahma Chary Age: 39years, Occ: Prop: MM Brothers Gold Works & House Property, R/o. H.no. 5-7-236, Housing Board Colony, Karimnagar. .... Opponents

Take notice that the above dispute is filed against you and others for recovery of money Several times notices were issued to you, But you have failed to receive the same. The above dispute is posted on 07-06-2023 for your appearance On that day you have to appear in person at 11.00 A.M . Before the Deputy Register referred above. Other wise the case will be decided ex-party.

DEPUTY REGISTRAR OF CHITS /ARBITRATION KARIMNAGAR

ప్రణాళికాబద్ధంగా ధాన్యం కొనుగోలు పూర్తి చేయాలి

జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ

నవతెలంగాణ-పెద్దపల్లి: జిల్లాలో ప్రణాళికాబద్ధంగా ధాన్యం కొనుగోలు ప్రక్రియ పూర్తి చేయాలని, రైస్ మిల్లర్లకు అలాట్ చేసిన ధాన్యాన్ని తప్పనిసరిగా దించుకునే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. సంగీత సత్యనారాయణ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం హైదరాబాద్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయం నుంచి రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్, పౌర సరఫరాల సంస్థ చైర్మన్ సర్దార్ రవీందర్ సింగ్, పౌర సరఫరాల కమిషనర్‌తో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో ధాన్యం కొనుగోలు అంశంపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. సంగీత సత్యనారాయణ సమీకృత జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులతో సమీక్షిస్తూ జిల్లాలో దాన్యం కొనుగోలు కేంద్రాలకు అలాట్ చేసిన రైస్ మిల్లులకు తప్పనిసరిగా ధాన్యం పంపాలని, రైస్ మిల్లులలో ఉన్న స్థలంలో దాన్యం దిగుబడి చేసుకోవాలని, ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద కొనుగోలు


వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

ఆగకుండా ప్రతిరోజు జరిగే విధంగా అధికారులు పర్యవేక్షించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి తోట వెంకటేష్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శ్రీధర్, జిల్లా వ్యవసాయ అధికారి ఆదిరెడ్డి, జిల్లా సహకార అధికారి మైఖేల్ బోస్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

ఘనంగా దశాబ్ది వేడుకల నిర్వహణ:
రాష్ట్ర ఆవతరణ దశాబ్ది వేడుకల నిర్వహణపై జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ సంబంధిత అధికారులతో సమీకత కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో బుధవారం రివ్యూ నిర్వహించారు. జూన్ 2 నుంచి జూన్ 22 వరకు 21 రోజుల పాటు ఘనంగా దశాబ్ది వేడుకల నిర్వహణకు ప్రభుత్వం నిర్ణయించిందని, నిర్దేశించిన షెడ్యూల్ మేరకు జిల్లాలో దశాబ్ది వేడుకలు విజయవంతంగా నిర్వహించేందుకు ప్రణాళికలు తయారు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కుమార్ దీపక్, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ సీపీఆర్‌పై అవగాహన కలిగి ఉండాలి

సర్పంచ్ గంట పద్మ వెంకట రమణా రెడ్డి

నవ తెలంగాణ-రామగిరి: ప్రతి ఒక్కరూ సీపీఆర్ పై అవగాహన కలిగి ఉండాలని సర్పంచ్ గంట పద్మ వెంకట రమణా రెడ్డి అన్నారు. గుండె పోటుకు గురైన వ్యక్తికి సత్వరమే సీపీఆర్ అందిస్తే వారి ప్రాణాలు కాపాడవచ్చని సూచించారు. బుధవారం మండలంలోని కల్వచర్ల గ్రామంలో సీపీఆర్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, కార్డియాక్ అరెస్టు కారణంగా పడిపోయిన వ్యక్తికి సీపీఆర్ ప్రక్రియ ద్వారా హృదయ శ్వాసకోశ పునరుజ్జీవనం కలిగించవచ్చన్నారు. కార్యక్రమంలో ఎంపీటీ కాటం భాస్కర్, ఎంపీటీసీ కొట్టె సందీప్, ఉప సర్పంచ్ వేము కనకయ్య, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, ఎంఎల్‌హెచ్‌పీ దీరజ, వార్డు సభ్యులు బిరుదు భాగ్యలక్ష్మి, కో ఆప్షన్ సభ్యులు బొల్లవరం భాస్కర్ రావు, ఏఎన్ఎంలు తార, తిరుమల, ఆశా వర్కర్లు, అంగన్వాడీ టీచర్స్, ప్రజలు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న సర్పంచ్ గంట పద్మ వెంకట రమణా రెడ్డి

కారుణ్య ఉద్యోగ నియామక పత్రాల అందజేత


ఉద్యోగ నియామక పత్రాలతో కార్మికుల వారసులు

నవతెలంగాణ-యైటింక్లైన్ కాలనీ: ఆర్జీ.2 ఏరియాలోని జీఎం చాంబర్‌లో కారుణ్య నియామకాల్లో భాగంగా చనిపోయిన/మెడికల్ ఇన్వాలిడేషన్ అయిన ఇద్దరు మాజీ ఉద్యోగుల వారసులకు ఉద్యోగ నియామక పత్రాల అందజేత కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆర్జీ-2 జనరల్ మేనేజర్ ఎ.మనోహర్ పాల్గొని నియామక పత్రాలు అందజేశారు. ఉద్యోగ నియామక పత్రాలు అందుకున్న వారికి ఆర్జీ-2 ఏరియాలో పోస్టింగ్ ఇస్తూ ఆర్డర్స్ అందజేశారు. గైర్హాజరు లేకుండా మంచి క్రమశిక్షణతో సీనియర్ ఉద్యోగుల సూచనలు, అధికారుల ఆదేశాల మేరకు రక్షణతో పని చేయాలని, అలాగే మీ తల్లిదండ్రులు అందించిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఏరియా జనరల్ మేనేజర్ ఎ.మనోహర్ సూచించారు. కార్యక్రమంలో టీబీజీకేఎస్ ఆర్జీ-2 ఏరియా ఉపాధ్యక్షుడు ఐలి శ్రీనివాస్, డీజీఎం (పర్సనల్), అధికార ప్రతినిధి జి.రాజేంద్ర ప్రసాద్, పర్యావరణ అధికారి సురేష్ బాబు, డిప్యూటీ పర్సనల్ అధికారి వంశీధర్ తదితరులు పాల్గొన్నారు.

రక్తదానం మరొకరికి ప్రాణదానం


రక్త దాతలకు సర్టిఫికెట్లు అందజేస్తున్న సొసైటీ సభ్యులు

నవతెలంగాణ-పెద్దపల్లి టౌన్: రక్తదానం మరొకరికి ప్రాణదానమని రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ కావేటి రాజగోపాల్ అన్నారు. పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రి రక్త నిధి కేంద్రంలో రక్త నిల్వలు లేనందున బుధవారం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో స్వచ్ఛంద రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో యువకులు, న్యాయవాదులు రక్తదానం చేశారు. ఈ సందర్భంగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ కావేటి రాజగోపాల్ మాట్లాడుతూ, ఆపదలో ఉన్నవారి కి, అత్యవసర పరిస్థితులలో ప్రసూతి పేషెంట్లకు రక్తం ఎంతో అవసరమని, యువత ముందుకు వచ్చి రక్తాన్ని రక్త నిలువల కేంద్రంలో ఇవ్వాల్సిందిగా కోరారు. కార్యక్రమంలో హాస్పిటల్ సూపరిండెంట్ డాక్టర్ షోరయ్య, టీవీఎస్ మూర్తి, పాం పాటి శ్రీకాంత్, సంపత్ రావు, సత్యనారాయణ, సుధాకర్, శ్రీహరి, రక్త నిల్వ సి బ్బంది రాము తదితరులు పాల్గొన్నారు.

బోనమెత్తిన దాసరి ఉష


బోనం ఎత్తుకున్న దాసరి ఉష

నవతెలంగాణ-పెద్దపల్లి టౌన్: పెద్దపల్లి మండలం పెద్దకాల్వల గ్రామంలో శ్రీ రేణుక ఎల్లమ్మ పట్నాలు, జాతర మహోత్సవ కార్యక్రమంలో బీఎస్పీ పెద్దపల్లి నియోజకవర్గం ఇంచార్జి దాసరి ఉష బోనం ఎత్తుకొని రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దాసరి ఉషని ఆలయ కమిటీ సభ్యులు శాలువాతో సన్మానించారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ -పెగడపల్లి:
పెగడపల్లి మండల పరిధిలోని రాజరాంపల్లి గ్రామానికి చెందిన బిఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయ కుడు బండారి జగ్గయ్య బుధవారం అనారో గ్యంతో మృతి చెందాడు. మృతుడి కుటుంబ సభ్యులను జడ్పీటీసీ కాసుగంటి రాజేందర్‌రావు ఫోన్‌లో పరామర్శించి. ఆ పార్టీ మండల ఉపాధ్యక్షుడు సాయిని రవి ద్వారా జడ్పిటిసి రాజేందర్ రావు మతుడి కుటుంబ సభ్యులకు 5 వేల రూపాయలు ఆర్థిక సాయం అందించాడు.
బాధిత కుటుంబ సభ్యులు సర్పంచ్ సాయిని సత్తెమ్మ, ఉప సర్పంచ్ నాగుల రాజశేఖర్ గౌడ్, బిఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు సాయిని రవీందర్, గ్రామ శాఖ అధ్యక్షుడు బండారి కనకయ్య, మార్కెట్ డైరెక్టర్ ఇటిక్యాల కిరణ్ కుమార్, కురుమ సంఘం అధ్యక్షుడు బండారి వీరయ్య పరామర్శించారు.

మిల్లర్లతో ఇబ్బందులు లేకుండా చూడాలి

కేంద్రాల్లో త్వరగా కొనుగోళ్లు పూర్తి చేయాలి

మున్సిపల్ చైర్‌పర్సన్ పుట్ట శైలజ

నవతెలంగాణ-మంథని: ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు రైస్ మిల్లర్లతో ఇబ్బందులు లేకుండా చూడాలని మున్సిపల్ చైర్‌పర్సన్ పుట్ట శైలజ, జిల్లా సివిల్ సప్లై అధికారిని కోరారు. మంగళవారం రాత్రి మంథనిలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్‌లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆమె సందర్శించగా రైతులు తమ సమస్యలు విన్నవించారు. లారీలు రావడం లేదని, మిల్లర్లు ఇబ్బందులకు గురి చేస్తున్నారని మున్సిపల్ చైర్‌పర్సన్ దృష్టికి తీసుకెళ్లడంతో వెంటనే ఆమె డీఎస్ఓతో ఫోన్‌లో మాట్లాడి సమస్యను వివరించారు. కేంద్రాల్లో త్వరగా కొనుగోళ్లు పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఆమె వెంట ఎంపీపీ కొండ శంకర్, మార్కెట్ కమిటీ చైర్మన్ ఎక్కేటి అనంత రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, మున్సిపల్ వార్డు కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు, స్థానిక నాయకులు ఉన్నారు.

రైతులు ఆందోళన చెందవద్దు
రైతులు పంట అమ్ముకోవడంలో ఆందోళన చెందవద్దని మున్సిపల్ చైర్‌పర్సన్ పుట్ట శైలజ అన్నారు. బుధవారం మంథనిలోని మార్కెట్ యార్డును సందర్శించిన ఆమె పోలీసుల సహకారంతో లారీల్లో ధాన్యం తరలించే ఏర్పాట్లు చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రస్తుతం లారీల కొరత ఉన్న క్రమంలో జడ్పీ


అధికారులతో మాట్లాడుతున్న మున్సిపల్ చైర్‌పర్సన్ పుట్ట శైలజ

చైర్మన్ పుట్ట మధూకర్ నేతృత్వంలో ఇసుక లారీలను ఆపి వాటిలో ధాన్యం తరలించే ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు. మంథనితో పాటు మండలంలోని ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల నుంచి పూర్తిస్థాయిలో ధాన్యం తరలించే విధంగా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఆమె వెంట సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, జడ్పీటీసీ తగరం సుమలత-శంకర్ లాల్, తహసీల్దార్ బండి ప్రకాష్, పెద్దపల్లి జిల్లా ఆర్టీఏ అధికారి రవికుమార్, మంథని ఆర్ఐ రాజిరెడ్డి, సంఘ కార్యదర్శి మామిడాల అశోక్ కుమార్, నాయకులు శంకర్ లాల్, రాజబాబు, పోలీస్, రెవెన్యూ అధికారులు, ప్యాడి సూపర్‌వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

సీనియర్ జర్నలిస్టు ఎలిగేటి శంకర్ కన్నుమూత

నవతెలంగాణ-గోదావరిఖని క్రైం:
గోదావరిఖనికి చెందిన సీనియర్ జర్నలిస్టు ఎలిగేటి శంకర్ (55) బుధవారం కన్నుమూశారు. గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో ఆయన బాధ పడుతున్నారు. బుధవారం స్థానిక జీఎం కాలనీలోని సింగరేణి కమ్యూనిటీ హాల్‌లో తన కుమార్తె వివాహ వేడుకలను జరిపించారు. వివాహ వేడుకలు ఇక ముగుస్తాయన్న కొద్ది క్షణాల్లోనే శంకర్ ఒక్కసారిగా కుప్పకూలిపోయాడు. హుటాహుటిన బంధువులు అతని గోదావరిఖని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించే లోగా మృతి చెందాడు. అప్పటి వరకు వివాహ వేడుకలతో సంతోషంగా ఉన్న ఆ కుటుంబంలో ఒక్కసారిగా విషాదచాయలు అలుముకున్నాయి. శంకర్ మృతితో కుటుంబ సభ్యులు, బంధువుల రోధనలు మిన్నంటాయి.


ఎలిగేటి శంకర్ (ఫైల్)

ప్రభుత్వ భూమిలో అక్రమంగా ఎర్రమట్టి తవ్వకాలు

ఫిర్యాదు చేసినా పట్టించుకోని అధికారులు


కోట్ల రూపాయల సంపద దోచుకుంటున్న అక్రమార్కులు


అక్రమంగా ఎర్ర మట్టి తరలిస్తున్న ట్రాక్టర్లు

నవతెలంగాణ-ముత్తారం:
మండలంలోని ఖమ్మంపల్లి గ్రామంలో ఉన్న ప్రభుత్వ భూమిలో ఎర్ర మట్టి తవ్వకాలు అక్రమంగా జరుగుతున్నాయి. మండలంలోని కొంత మంది ట్రాక్టర్ యాజమానులు ఈ తవ్వకాలకు పాల్పడుతున్నారని.. పలువురు ఆరోపిస్తున్నారు. ప్రజల అవసరాలను ఆసరగా చేసుకున్న కొంత మంది ట్రాక్టర్ యాజమానులు ప్రభుత్వ భూమిలో అక్రమంగా తవ్వకాలు జరుపుతూ జేబులు నింపుకుంటున్నారని స్థానికంగా గుసగుసలు వినిపిస్తున్నాయి. గత మూడు రోజుల నుంచి రాత్రి వేళల్లో ఖమ్మంపల్లిలోని ప్రభుత్వ భూమితో పాటు, పెద్ద చెరువులో తవ్వకాలు జరుపుతూ ప్రభుత్వ ఖజానాకు తూట్లు పెడుతూ ఎర్ర మట్టిని ట్రాక్టర్ల యజమానులు అక్రమంగా తరలిస్తున్నారని, ఒక్కో ట్రాక్టర్ ట్రిప్పుకు వెయ్యి నుంచి మూడు వేల రూపాయల తీసుకుంటూ దండుకుంటున్నారనే ఆరోపణలు ఉన్నాయి. దీనిపై ఉన్నతస్థాయి అధికారులకు ఎన్ని ఫిర్యాదులు చేసినా పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. దీనిపై ముత్తారం తహసీల్దార్ కె.వరంధన్‌ను వివరణ కోరగా, మట్టి తరలింపు కోసం తాము ఎలాంటి అనుమతులు ఇవ్వలేదని, నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా మట్టిని తరలిస్తున్న వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

నూతన సబ్ డివిజన్‌గా జూలపల్లి మండలం ఏర్పాటు

నవతెలంగాణ-జూలపల్లి:
జూలపల్లి మండలాన్ని నూతన పంచాయతీరాజ్ సబ్ డివిజన్‌గా ఏర్పాటు చేసినందుకు మండల ప్రజలు తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. అలాగే నూతన పంచాయతీ రాజ్ సబ్ డివిజన్‌గా ఏర్పాటు చేసినందుకు, జూలపల్లి సర్పంచ్, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు దార బోయిన నర్సింగ్ యాదవ్ మండల కేంద్రంలో ఉన్న 13 గ్రామాలకు సంబంధించిన పంచాయతీ రాజ్ పనులను సులువుగా చేసుకోవడానికి ఏర్పాటు చేసిన తెలంగాణ ప్రభుత్వం, రాష్ట్ర ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.


సర్పంచ్ నర్సింగ్ యాదవ్

"గజ్జ పూజ" కార్యక్రమం

నవతెలంగాణ -జగిత్యాల :
పట్టణంలోని అష్టలక్ష్మి ఆలయంలో శ్రీనిధి స్కూల్ సమ్మర్ క్యాంప్‌లో భాగంగా నాట్య గురువులు యమున ఆధ్వర్యంలో నిర్వహించిన భరత నాట్యం "గజ్జ పూజ" కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ బోగ శ్రావణి పాల్గొన్నారు.

ప్రభుత్వ స్థలాలను నిరుపేదల ఇండ్ల నిర్మాణానికి ఇవ్వాలి

సీపీఎం జిల్లా కార్యదర్శి వై.యాకయ్య

4వ భూ పోరాట కేంద్రంలో వంటావార్పు

నవతెలంగాణ-గోదావరిఖని: ప్రభుత్వ స్థలాలను నిరుపేదల ఇండ్ల నిర్మాణానికి ఇవ్వాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వై. యాకయ్య డిమాండ్ చేశారు. సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో 4వ భూ పోరాట కేంద్రం జంగాలపల్లి వద్ద 38వ రోజు బుధవారం భూ పోరాటం కొనసాగింది. ఈ సందర్భంగా పోరాటం చేస్తున్న నిరుపేదలతో 3,5వ డివిజన్ యువకులు వంటావార్పు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సహపంక్తి భోజనాలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. 3,5వ డివిజన్ యువజన నాయకులు కృష్ణ, వెంకటేష్, శశి స్వచ్ఛందంగా ముందుకు వచ్చి వంటావార్పు కార్యక్రమం నిర్వహించడం, భూ పోరాటంలో సీపీఎం పార్టీకి మద్దతు ప్రకటించడం హర్షనీయమన్నారు. సీపీఎం పార్టీ నిర్వహిస్తున్న భూ పోరాటానికి ప్రతి ఒక్కరి మద్దతు ఉందనీ, రాష్ట్ర ప్రభుత్వం, ఉన్నతాధికారులు వెంటనే అర్హులైన ఇండ్లు లేని నిరుపేదలందరికీ ఇండ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రానున్న కాలంలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సీపీఎ పార్టీ కార్యదర్శి వర్గ సభ్యులు వేల్పుల కుమారస్వామి, నాయకులు నాగమణి, ఫైముద, పీర్ మహమ్మద్, జంగాలపల్లి గ్రామ ప్రజలు తదితరులు ఉన్నారు.


మాట్లాడుతున్న సీపీఎం జిల్లా కార్యదర్శి వై.యాకయ్య

ప్రజలను దగా చేస్తున్న కేసీఆర్

ఏఐసీసీ కార్యదర్శి నదిం జావేద్


నవతెలంగాణ-జగిత్యాల: ప్రజలను సీఎం కేసీఆర్ దగా చేస్తున్నారని ఏఐసీసీ కార్యదర్శి నదిం జావేద్ అన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రానికి వచ్చిన ఏఐసీసీ కార్యదర్శి నదిం జావేద్‌కు కాంగ్రెస్ పార్టీ తరపున ఘన స్వాగతం పలికారు. పుల బోకెలు ఇచ్చి, శాలువాలు కప్పి స్వాగతం పలికారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి మాట్లాడుతూ.. సమాజంలో సామాజికంగా, ఆర్థికంగా వెనకబడిన వారికి రాజ్యాంగంలో అంబేద్కర్ విద్య, ఉద్యోగాల్లో రిజర్వేషన్ కల్పించారు. జనాభా ప్రాతిపదికన నిధులు విడుదల చేసేలా నిబంధనలు పొందుపర్చారు. ఎస్సీ, ఎస్టీ జనాభా ప్రాతిపదికన రాష్ట్ర ప్రభుత్వాలు నిధులు విడుదల చేయాలని యుపీఏ చైర్పర్సన్‌కు ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ రూపొందించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఎస్సీ, ఎస్టీ డెవలప్మెంట్ ఫండ్‌గా పేరు మార్చి, నిధులు ఖర్చు చేయకుండ రాబోయే సంవత్సరంలో క్యారీ ఫార్వర్డ్‌ను ఆసరాగా చేసుకొని దళితులను దగా చేస్తున్నారని ఆరోపించారు. దళితులకు మూడు ఎకరాల భూమి పథకం కనుమరుగైంది. మూడు ఎకరాల భూమి రూ.10లక్షలకు ఎకరం చొప్పున ఇచ్చిన దళితులకు రూ..30 లక్షలు ఇవ్వాలి. కళ్యాణలక్ష్మి నిధులు కూడా ఎస్సీ నిధుల నుండి వెచ్చిస్తున్నారన్నారు. రూ.30 వేల కోట్లు ఖర్చు చేస్తే ఇళ్లు లేని దళితులు ఉండని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు అధ్యక్షుడు అడ్లూరు లక్ష్మణ్ కుమార్, పీసీసీ సభ్యులు గిరి నాగభూషణం, పీసీసీ కార్యదర్శి బండ శంకర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గాజంగి నందయ్య, కల్లేపల్లి దుర్గయ్య పాల్గొన్నారు.



ఆర్ఎఫ్‌సీఎల్ కాంట్రాక్టు కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

పీసీకేఎస్ జిల్లా అధ్యక్షులు ఐ.క్రిష్ణ డిమాండ్

నవతెలంగాణ-గోదావరిఖని:
ఆర్ఎఫ్‌సీఎల్ కాంట్రాక్టు కార్మి కుల సమస్యల పరిష్కరించాలని ఐఎఫ్‌టీయూ అనుబంధ పెద్దపల్లి జిల్లా కాంట్రాక్టు కార్మికుల సంఘం అధ్యక్షులు ఐ. క్రిష్ణ డిమాండ్ చేశారు. కాంట్రాక్టు కార్మికుల సమస్యలపై రామగుండం అసిస్టెంట్ లేబర్ కమిషనర్‌కు బుధవారం ఆయన వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆర్ఎఫ్ సీఎల్‌లో సుమారు వెయ్యి మంది కాంటాక్ట్ కార్మికులకు పైగా వివిధ కేటగిరీల్లో డిపార్ట్‌మెంట్‌లో పని చేస్తున్నారని, యాజమాన్యం వీరికి ఎలాంటి చట్టబద్ధ హక్కులు కల్పించకుండా కార్మికులతో వెట్టి చాకిరి చేయించుకుంటున్నారని ఆరోపించారు. యాజమాన్యంతో కలిసి చర్చించటానికి అనేక ప్రయత్నాలు చేసినా సహకరించడం లేదన్నారు. గత 40 సంవత్సరాలుగా విప్లవ ట్రేడ్ యూనియన్ ఐఎఫ్‌టీయూ ఎన్టీపీసీ, సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారానికి పని చేస్తుందని తెలిపారు. ఆర్ఎఫ్‌సీఎల్ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై అసిస్టెంట్ లేబర్ కమిషనర్ వెంటనే స్పందించి, ఆర్ఎఫ్‌సీఎల్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు ఈ.నరేష్, తిప్పని రాంకీ, కన్నవేణి కుమారస్వామి, శ్రీధర్, చింతల ప్రవీణ్, రమేష్, ప్రవీన్ తదితరులున్నారు.



ఎంబీబీఎస్ ఫలితాల్లో 1291వ ర్యాంకు

విద్యార్థినిని అభినందించిన బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చల్ల నారాయణ రెడ్డి

నవతెలంగాణ- మంథని: మండలంలోని పుట్టపాక గ్రామానికి చెందిన చాట్లపల్లి రాజయ్య కుమార్తె నవ్య ఇటీవలే వచ్చిన ఎంబీబీఎస్ ఫలితాల్లో 1291వ ర్యాంకు సాధించింది. ఈ సందర్భంగా బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, సింగిల్ విండో చైర్మన్ నవ్యను అభినందిస్తూ శాలువాతో ఘనంగా సత్కరించి సన్మానించారు. నవ్య జీవితంలో మరెంతో ఉన్నతమైన చదువులు చదువుకొని ఉన్నత స్థాయిలో ఆకాంక్షించారు. పై చదువుల కోసం బహుమానాన్ని అందజేశారు. ఆయన వెంట స్థానిక ఉప సర్పంచ్ మిట్ట శంకర్, కాటారం మాజీ జడ్పీటీసీ దుర్గం.మల్లయ్య, రమేష్, వేణు తదితరులు ఉన్నారు.


విద్యార్థినిని అభినందిస్తున్న చల్ల నారాయణ రెడ్డి

ధైర్యంగా ఉండండి.. అండగా ఉంటాం

నవతెలంగాణ-మంథని: మంథని నియోజకవర్గంలోని బీఆర్ఎస్ పార్టీ మల్హర్ మండల మాజీ అధ్యక్షులు తాజోద్దీన్ సోదరుడు ఎండీ గౌస్ మోహిద్ పాషా అనారోగ్యంతో మంగళవారం రాత్రి మృతి చెందాడు. విషయం తెలుసుకున్న పెద్దపల్లి జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్, రాష్ట్ర యువ నాయకులు జక్కు రాకేష్‌తో కలిసి ఎండీ గౌస్ మోహిద్ పాషా కుటుంబ సభ్యులను పరామర్శించారు. గౌస్ మోహిద్ పాషా మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించి మృతికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. పిల్లల కోసం ధైర్యంగా ఉండాలని, బీఆర్ఎస్ ప్రభుత్వం అండగా ఉంటుందని మనోధైర్యం నింపారు.

యువతి వివాహానికి చేయూత

నవతెలంగాణ-పెద్దపల్లి టౌన్: పెద్దపల్లి పురపాలక సంఘం 8వ వార్డు ఎంఐఎం కౌన్సిలర్ బొంకూరి భాగ్యలక్ష్మి కోరిక మేరకు ఆ వార్డు పరిధిలోని కుమ్మరి వారి వివాహానికి బుధవారం కేసీఆర్ సేవా దళం రాష్ట్ర ఉపాధ్యక్షులు, జూలపల్లి జడ్పీటీసీ బొద్దుల లక్ష్మణ్ ఆర్థిక చేయూత అందించారు. ఆడబిడ్డ వివాహానికి చేయూతనందించిన లక్ష్మణ్ భవిష్యత్తులో ఉన్నత పదవులను అలంకరించి ప్రజలకు సేవలందించాలని వార్డు కౌన్సిలర్ బొంకూరి భాగ్యలక్ష్మి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కేసీఆర్ సేవాదళం జిల్లా అధ్యక్షులు దండే వెంకటేశ్వర్లు, పట్టణ అధ్యక్షులు షకీల్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.


ఆర్థిక సహాయం అందజేస్తున్న వార్డు కౌన్సిలర్, కేసీఆర్ సేవాదళం నాయకులు

రాజీవ్ గాంధీ ఆన్‌లైన్ క్విజ్ కాంపిటీషన్ పోస్టర్ల ఆవిష్కరణ

నవతెలంగాణ-పెద్దపల్లి టౌన్: హైద్రాబాద్ యూత్ డిక్లరేషన్ స్ఫూర్తిగా రాజీవ్ గాంధీ యూత్ ఆన్‌లైన్ క్విజ్ కాంపిటీషన్ నిర్వహిస్తున్నట్లు యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు పూదరి చంద్రశేఖర్ తెలిపా రు. బుధవారం క్విజ్‌కు సంబందించి వివరాలను చంద్రశేఖర్ విలేకరులకు వెల్లడించారు. యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు శివసేనా రెడ్డి ఆదేశాల మేరకు పోటీలను చేపట్టినట్లు తెలిపారు. 60 మార్కుల తో కూడిన ప్రశ్నలకు సమాధానాలు రాయాల్సి ఉం టుందని, నియోజకవర్గాల వారిగా మంచి ప్రతిభ కనబరిచిన 44 మందికి బహుమతులను అందించను న్నట్లు వివరించారు. మొదటి బహుమతి కింద మహిళలకు చార్జింగ్ స్కూటి, అబ్బాయిలకు ల్యాప్ టాప్, మూడవ బహుమతి ట్యాబ్, ఇతర బహుమతులు ఉంటాయన్నారు. 7661899899 నంబరుకు మిస్ కాల్ ఇచ్చినట్లయితే రిజిస్ట్రే షన్ లింక్ మొబైలుకు వస్తుందని, అందులో వివరాలు నమోదు చేసి 1221 రెఫరల్ కోడ్‌ను నమోదు చేయాలని తెలిపారు. జూన్ 2న పరీక్ష ఉంటుందని, జూన్ 1లోగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు.


పూదరి చంద్రశేఖర్

ప్రమాద బాధితునికి ఆర్థిక సాయం అందజేత

నవతెలంగాణ-యైటింక్లైన్ కాలనీ: గీత కార్మికునిగా విధులు నిర్వహిస్తూ ప్రమాదానికి గురైన రామగుండం మండలం అల్లూరు గ్రామానికి చెందిన మోత్కూరి వీరయ్య గౌడ్‌కి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో తాడి కార్పొరేషన్ ద్వారా రూ.15 వేల ఆర్థిక సాయాన్ని తాడి కార్పొరేషన్ చైర్మన్ పల్లె రవికుమార్ గౌడ్ బాధితునికి బుధవారం అందజేశారు. చెక్కు అందజేత కార్యక్రమానికి పెద్దపల్లికి వచ్చిన తాడి కార్పొరేషన్ చైర్మన్ పల్లె రవికుమార్ గౌడ్‌ని రామగుండం మండల అధ్యక్షుడు బీనవేని రవి గౌడ్ ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పెద్దపల్లి ఎంపీపీ బండారి స్రవంతి శ్రీనివాస్ గౌడ్, సర్వాయి పాపన్న మోకుదెబ్బ గౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు జాగిరి అంజి గౌడ్, పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు వేగోళం శంకర్ గౌడ్, పెద్దపల్లి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పల్లెర్ల శ్రీనివాస్ గౌడ్, జిల్లా కార్యదర్శి వడ్లకొండ శ్రీనివాస్ గౌడ్, రామగుండం మండల అధ్యక్షుడు బీనవేని రవి గౌడ్ పాల్గొన్నారు.

ఏఎల్పీ గనిని సందర్శించిన డైరెక్టర్ ఎన్‌వీకే శ్రీనివాస్


గనిని సందర్శిస్తున్న డైరెక్టర్ ఎన్వికె శ్రీనివాస్

నవతెలంగాణ-రామగిరి: సింగరేణి ఆర్జీ-3 ఏరియాలోని ఏఎల్పీ గనిని డైరెక్టర్ ఆపరేషన్స్ ఎన్‌వీకే శ్రీనివాస్ బుధవారం సందర్శించారు. ఈ సందర్భంలో ఏఎల్పీ గని జీఎం ఏపీఏ కె.వెంకటేశ్వర్లు, ఇంచార్జి పీఓకే జనార్దన్‌తో లాంగ్ వాల్, డెవలప్మెంట్, పంపులు వాటి పురోగతిని సమీక్షించి తగు సూచనలు చేశారు. అలాగే పంచ్ ఎంట్రీ ఇన్స్పెక్షన్ చేసి పనులు జనవరి 2024 లోపు పూర్తి చేయాలని సూచించారు. సబ్ స్టేషన్, ఫ్యాన్ హౌస్ దగ్గర వర్షాకాలంలో వరద నీటి నుండి కాపాడుకోవడానికి వేసిన కర కట్టాను తనిఖీ చేసి తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఓసిపి-2 ప్రాజెక్ట్ అధికారి మచ్చ గిరి నరేందర్, ఇంఛార్జి ఏజెంట్ కె.జనార్దన్, ఏరియా ఇంజనీర్ సీతారామం, ప్రాజెక్టు ఇంజనీర్ రఘురాం, ఓసిపి-2 మేనేజర్ కెవి రామారావు తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టు కుటుంబాన్ని పరామర్శించిన అధికారులు

నవతెలంగాణ-రామగిరి: రామగిరి మండలం జర్నలిస్టు కొండ్ర సుకుమార్ గౌడ్, మాజీ సర్పంచ్ కొండ్ర వెంకన్న గౌడ్ తల్లి కొండ్ర రాజమ్మ ఇటీవల మృతి చెందారు. విషయం తెలుసుకున్న మంథని సీఐ గడి కొప్పుల సతీష్, రామగిరి ఎస్ఐ కటికె రవి ప్రసాద్, పెద్దపల్లి కలెక్టరేట్ సూపరిండెంట్ ఉమాశంకర్ బుధవారం వారి కుటుంబాన్ని పరామర్శించారు. రాజమ్మ మృతి పట్ల తీవ్ర సంతాప వ్యక్తం చేస్తూ ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అనంతరం రాజమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో రామగిరి ఎంపీటీ కాటం భాస్కర్, ఎంపీటీసీ మారగోని కరుణ కుమార స్వామి గౌడ్, పంచాయతీ కార్యదర్శి అల్లి రామ్మోహన్, వార్డు సభ్యులు కోండ్ర సారయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



వ్యవసాయ పరిశోధన స్థానంలో విత్తన మేళా

నవతెలంగాణ - కరీంనగర్

రైతులకు నాణ్యమైన విత్తనాలను అందించాలనే ఉద్దేశంతో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం వారు ప్రతి సంవత్సరం మే 24న రాష్ట్ర వ్యాప్తంగా అందుబాటులో ఉన్న వ్యవసాయ పరిశోధన స్థానాలలో విత్తన మేళా నిర్వహిస్తున్నట్టు ప్రిన్సిపాల్ సైంటిస్ట్ హెడ్ డాక్టర్ జి.మంజులత తెలిపారు. ఈ సందర్భంగా కరీంనగర్ వ్యవసాయ పరిశోధనా స్థానం ఆధ్వర్యంలో విత్తన మేళా, ప్రదర్శన నిర్వహించారు. అనంతరం మంజులత మాట్లాడుతూ.. పంటలో ఎక్కువ దిగుబడి నాణ్యమైన విత్తనంతోనే సాధ్యమవుతుందన్నారు. కరీంనగర్ వ్యవసాయ పరిశోధన స్థానం నుంచి విడుదలైన ఎండు తెగులుని తట్టుకుని మంచి దిగుబడిని ఇచ్చే మొక్కజొన్న సంకర రకమైన కరీంనగర్ మక్క 1, తక్కువ కాలపరిమితి కలిగి మంచి దిగుబడినిచ్చే సంకర రకమైన కరీంనగర్ మక్కతో పాటు తాండూరు పరిశోధన స్థానం నుంచి విడుదలైన కందిలో అధిక దిగుబడిని ఇచ్చే హనుమ (టీడీఆర్‌జీ 4) రకాన్ని రైతులకు విక్రయించడానికి అందుబాటులో ఉంచినట్టు చెప్పారు. రైతులందరూ మారుతున్న వాతావరణానికి అనుగుణంగా భూసార పరీక్ష, పచ్చిరొట్ట పంటలు, అంతర పంటలు, వరికి ముందు పెసర సాగు చేస్తూ మంచి ఫలితాలు పొందాలని సూచించారు. ముఖ్య అతిథి జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్ మాట్లాడుతూ.. రైతులందరూ ఈ విత్తన మేళాను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అలాగే వ్యవసాయ శాఖ వారు అందుబాటులో ఉంచిన పచ్చిరొట్ట, జనుము, జీలుగ విత్తనాలు తీసుకొని సాగు చేయాలని కోరారు. ముఖ్యంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం నుంచి విడుదలైన వరి రకాలలో జగిత్యాల వరి 1 (జేజీఎల్ 24423) గత మాసంలో కురిసిన వడగండ్లను తట్టుకుని గింజ రాలకుండా మంచి దిగుబడి వచ్చిందని తెలిపారు. కరీంనగర్ జిల్లా ఏరువాక కేంద్రం కో ఆర్డినేటర్ డాక్టర్ కె.మదన్ మోహన్ రెడ్డి అధిక సాంద్రత ప్రత్తి సాగులో మెళకువలు, సాగు విధానం గురించి వివరించారు. అనంతరం శాస్త్రవేత్తలు డాక్టర్ డి.శ్రావణి, డాక్టర్ జి.ఉషారాణి వానకాలంలో సాగు చేసే వివిధ పంటలకి సంబంధించి అనువైన రకాలు, వాటి లక్షణాలను వివరిస్తూ పంటలను విత్తుకునే సమయాన్ని కూడా వివారించారు. అనంతరం


కార్యక్రమంలో పాల్గొన్న వ్యవసాయాధికారులు, శాస్త్రవేత్తలు

సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ విజయ భస్కర్, డాక్టర్ పి.మధుకర్ రావు, డాక్టర్ ఎం.రాజేంద్ర ప్రసాద్, విత్తన ధృవీకరణ ఆఫీసర్ నవీన్‌రెడ్డి మాట్లాడారు. అలాగే తెలంగాణ విత్తన అభివృద్ధి సంస్థ అధికారి శ్రీకాంత్ ప్రస్తుతం సంస్థలో అందుబాటులో ఉన్న విత్తనాలు, వాటికి సంబంధించిన ధరలను రైతులకు వివరించారు. కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు, 62 మంది రైతులు పాల్గొన్నారు.

రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు వంచ సుదర్శన్‌రెడ్డి


పోస్టర్లు ఆవిష్కరిస్తున్న రెడ్డి సంఘం నాయకులు

నవతెలంగాణ - రామడుగు

గత ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన రూ.5వేల కోట్లతో చట్టబద్ధతతో కూడిన రెడ్డి కార్పొరేషన్ వెంటనే ఏర్పాటు చేయాలని ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు వంచ సుదర్శన్‌రెడ్డి డిమాండ్ చేశారు. డిమాండ్ల సాధనకోసం రెడ్డి సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో జూన్ 6న కరీంనగర్‌లో నిర్వహించే రెడ్ల ఆత్మీయ సమ్మేళనం వాల్‌పోస్టర్లను మండలంలోని దేశరాజుపల్లి, దత్తోజిపల్లి, వెంకట్రావుపల్లి గ్రామాల్లో బుధవారం ఆవిష్కరించి మాట్లాడారు. సమ్మేళనంలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో రెడ్డి సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు బండ అజయ్‌రెడ్డి, సింగిల్ విండో ఉపాధ్యక్షుడు రవీందర్‌రెడ్డి, నాయకులు శరత్ చంద్రరెడ్డి, రవీందర్‌రెడ్డి, ఎడ్మ సుగుణాకర్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, ఎడ్మ గోవర్ధన్‌రెడ్డి, మనోహర్‌రెడ్డి, అనంతరెడ్డి, మల్లారెడ్డి, దామోదర్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, మాడుగుల శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

పుస్తెమెట్టెలు అందజేత

నవతెలంగాణ - రామడుగు



మండలంలోని శ్రీరాములపల్లి పరిదిలోని మాడిశెట్టిపల్లికి చెందిన మాడిశెట్టి అరుణ, చంద్రయ్య దంపతుల కూతురు మౌనిక వివాహానికి కరీంనగర్ డెయిరీ తరపున మేనేజర్ పుస్తెమెట్టెలు అందజేశారు. వారివెంట సూపర్‌వైజర్ బాపురెడ్డి, అధ్యక్షుడు మహేందర్, రైతులు పాల్గొన్నారు.

ఎల్లమ్మ బోనాలులో పాల్గొన్న ప్రభుత్వ విప్

నవతెలంగాణ - జమ్మికుంట


పాల్గొన్న ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి

జమ్మికుంట మండలంలోని మడిపల్లి గ్రామంలో బుధవారం గౌడ కులస్తుల ఆరాధ్య దైవం ఎల్లమ్మ తల్లి బోనాలు ప్రత్యేక పూజలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డితో కలిసి మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్‌రావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ గౌడ సంఘం అధ్యక్షుడు కొండపాక రమేష్, తదితరులు పాల్గొన్నారు.

ఆర్‌ఎంపీ, పీఎంపీ సంఘ నాయకులతో చొప్పదండి ఎమ్మెల్యే సమావేశం


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రవిశంకర్

నవతెలంగాణ - గంగాధర : గంగాధర మండలం బూరుపల్లి గ్రామంలోని ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ నివాస కార్యాలయంలో చొప్పదండి నియోజకవర్గ ఆధ్యక్ష, కార్యదర్శుల సమావేశం బుధవారం నిర్వహించారు. ఆ సంఘం బాధ్యులు అనేక సమస్యలపై, అంశాలపై చర్చించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు అత్యవసర సేవలు అందిస్తూ ప్రథమ చికిత్స ద్వారా ప్రాణాలు కాపాడుతున్నారని అన్నారు. చొప్పదండి నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో దాదాపు 400 మంది ఆర్‌ఎంపీ, పీఎంపీలు ప్రజలకు సేవలు అందించడం గొప్ప విషయం అన్నారు. సమావేశంలో గంగాధర, రామడుగు, చొప్పదండి, కొడిమ్యాల, మల్యాల, బోయినిపల్లి మండలాల్లోని సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు

పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠాపన

నవతెలంగాణ - సైదాపూర్ :



మండలంలోని బొమ్మకల్ గ్రామంలో పోచమ్మ, పెద్దమ్మ తల్లి విగ్రహాలు, శివాలయంలో ధ్వజస్తంభం, సీతారాముల విగ్రహాలు ప్రతిష్ఠాపన చేశారు. పోచమ్మ తల్లికి ఘనంగా బోనాలు సమర్పించారు. కార్యక్రమంలో సర్పంచ్ చిట్టి ప్రత్యూష, ఎంపిటిసి ఏరుకొండ ఇందిరా, నాయకులు పాల్గొన్నారు.

భూలక్ష్మి మహాలక్ష్మి బొడ్రాయి ప్రతిష్ఠాపన

నవతెలంగాణ - జమ్మికుంట :



జమ్మికుంట మండలం తనుగుల గ్రామంలో బుధవారం భూలక్ష్మి మహాలక్ష్మి బొడ్రాయి విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గెల్లు శ్రీనివాస్ యాదవ్ సతీమణి గెల్లు శ్వేత పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. తనుగుల సర్పంచ్ చిలుముల వసంతరామస్వామి, ఎంపీటీసీ వాసాల నిరోషరామస్వామి, గ్రామ అధ్యక్షుడు గాజ సురేష్, నాయకులు రామ్మోహన్‌రెడ్డి, రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారులకు నెట్, వాలీ బాల్ అందజేసిన సర్పంచ్

నవతెలంగాణ - గన్నేరువరం :



మండలంలోని పారువెల్ల గ్రామ యువ క్రీడాకారులకు సర్పంచ్,సర్పంచ్ పోరం మండల అధ్యక్షులు తీగల మోహన్ రెడ్డి బుధ వారం నెట్, వాలీ బాల్ కిట్ లను అందజేశారు. ఉప సర్పంచ్ అక్కరాజు ఆశాలు, బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు పిట్టల రాములు, వార్డు సభ్యులు అంజయ్య యువ క్రీడాకారులు పాల్గొన్నారు.

నాణ్యమైన విత్తనాలు, పురుగు మందులను అమ్మాలి

తహసీల్దార్ అంబటి రజిత


మాట్లాడుతున్న తహసీల్దార్ అంబటి రజిత

నవతెలంగాణ - చొప్పదండి : మండలంలోని ఫర్టిలైజర్స్, పెస్టిసైడ్స్ దుకాణదారులు రైతులకు నాణ్యమైన విత్తనాలు, పురుగుల మందులు అమ్మాలని చొప్పదండి తహసీల్దార్ అంబటి రజిత సూచించారు. బుధవారం చొప్పదండి మండలంలోని విత్తన, పురుగుల మందులు, ఎరువుల డీలర్స్‌తో రెవెన్యూ, పోలీస్ వ్యవసాయ శాఖ అధికారులతో సమావేశాన్ని నిర్వహించారు. స్టాక్ రిజిస్టర్లు, స్టాక్ బోర్డ్స్ నిర్వహిస్తూ మంచి విత్తనాలను అందించాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్సై ఉపేంద్రచారి, వ్యవసాయ అధికారి వి.వంశీకృష్ణ పాల్గొన్నారు.

ఉపాధి కూలీలకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ


ఉపాధి కూలీలతో మాట్లాడుతున్న సత్యనారాయణ

నవతెలంగాణ - మానకొండూర్ : మండలంలోని చెంజర్ల గ్రామంలో ఉపాధి హామీ పని ప్రాంతాన్ని బుధవారం కాంగ్రెస్ కరీంనగర్ జిల్లా కమిటీ అధ్యక్షుడు కవ్వంపల్లి సత్యనారాయణ స్థానిక నాయకులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన కూలీలతో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం ఆ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు గోల్లేన కొమురయ్య ఆధ్వర్యంలో మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నందగిరి రవీంద్రచారి, జిల్లా నాయకులు రామిడి తిరుపతి, సాయిరి దేవయ్య, ఉపసర్పంచ్ తాళ్ల కుమార్, గట్టు శ్రీధర్, మర్రి ఓదెలు, కానిగంటి మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

ఆస్పత్రిలో అన్నదానం



నవతెలంగాణ-కరీంనగర్ : నగరంలోని అచీవర్స్ పాఠశాల అధినేత సీహెచ్.వెంకటేశ్వర్లు కుమార్తె కీర్తిశేషులు డాక్టర్ మాన్విని స్మృత్యర్థం జిల్లా ప్రధానాస్పత్రిలో భరోసా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో పాఠశాల సిబ్బంది అన్నదాన వారోత్సవాలు ప్రారంభించారు. ఆస్పత్రిలోని రోఘులు, వారి బంధువులకు 150 మందికి పైగా అన్నదానం చేశారు. కార్యక్రమంలో భరోసా అధ్యక్షుడు అకినపెల్లి నాగరాజు, సిహెచ్.హర్షిత్, విజయప్రసాద్ షరీఫ్, లక్ష్మీప్రియ, వనిత, రుగ్నా తదితరులు పాల్గొన్నారు.

స్నేహితుడి కుటుంబానికి అండగా..



నవతెలంగాణ - సిరిసిల్ల

ఈనెల 11న రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్ళపల్లి మండలం సారంపల్లి రైస్ మిల్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో దేశాయిపల్లె గ్రామానికి చెందిన గట్టు బాల్ రెడ్డి అనే యువరైతు మృతి చెందాడు. మృతునికి భార్య ఉమా, కూతుర్లు రుత్విక, సాత్విక,లు ఉన్నారు. తమ ఆప్తమిత్రుడిని కోల్పోయామని ఆ మిత్రుడి కుటుంబానికి అండగా నిలవాలనే ఉద్దేశంతో బాల్‌రెడ్డి చిన్ననాటి మిత్రులు, సోషల్ మీడియా ద్వారా సేకరించిన రూ.53వేల ఆర్థిక సహాయాన్ని బుధవారం కుటుంబ సభ్యులకు అందజేశారు. అందజేసిన వారిలో జిల్లా రజక సంఘం అధ్యక్షుడు దుబ్బాక రమేష్, చిన్న లింగాపూర్ ఎంపీటీసీ బైరినేని రాము, వ్యక్తులం శ్రీను, పయ్యావుల వెంకటేష్, ఎడ్ల శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.

ఆయిల్ పామ్ సాగుపై రైతులకు అవగాహన



రైతులకు అవగాహన కల్పిస్తున్నా ఎంపీపీ

నవతెలంగాణ - రుద్రంగి

పంటమార్పిడి విధానంతోనే రైతులకు లాభాలు వస్తాయని ఎంపిపి గంగం స్వరూప మహేష్ అన్నారు.తెలంగాణ రాష్ట్ర ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ శాఖ మరియు ప్రియునిక్ ప్రైవేట్ లిమిటెడ్ రాజన్న సిరిసిల్ల జిల్లా ఆధ్వర్యంలో ఆయిల్ పామ్ సాగు విస్తరణ పై రుద్రంగి రైతు వేదికలో అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎంపిపి గంగం స్వరూప మహేష్,సర్పంచ్ తర్రె ప్రభలత మనోహర్, పాల్గొని మాట్లాడుతూ,రైతులు ఎప్పుడు ఓకేరకం పంటలు వేయకుండా పంటమార్పిడి విధానాన్ని అనుసరించాలని అన్నారు. ఆయిల్ పామ్ సాగుకు కావలసిన సబ్సిడీ డ్రిప్పు సిస్టం, మొక్కలతో పాటు ఆయిల్ పామ్ బంధు ద్వారా రూ.4200 కూడా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అందిస్తుందని అన్నారు.అలాగే ఆయిల్ పామ్ పంటను కూడా ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని అన్నారు.ఆయిల్ పామ్ పంట వేయడం తో పాటు మొక్కల మధ్యలో అంతరపంట కూడా వెసుకోవచ్చని అన్నారు. రైతులు ప్రభుత్వం అందించే సబ్సిడీలను ఉపయోగించుకుంటూ ఆయిల్ పామ్ సాగు చేయాలని కోరారు. అనంతరం రుద్రంగిలో ఆయిల్ పామ్ సాగు చేస్తున్న మంచే చిన్న భూమయ్య అనే రైతును సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రియునిక్ ప్రైవేట్ లిమిటెడ్ జిల్లా సూపర్వైజర్ రాంబాబు, రైతు బంధు కన్వీనర్ అల్లూరి రాజిరెడ్డి,మార్కెట్ వైస్ చైర్మన్ కంటే రెడ్డి,వర్డ్ మెంబర్ చెప్యాల గణేష్, వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.

హామీ నిలబెట్టుకోని మంత్రి

కాంగ్రెస్ నగర అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డి

డబుల్ బెడ్‌రూం ఇండ్ల పరిశీలన



డబుల్ బెడ్‌రూం ఇండ్లను పరిశీలిస్తున్న కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ - కరీంనగర్ : నాలుగేళ్ల క్రితం ఆరెపల్లిలో రోడ్డు వెడల్పులో ఇండ్లు కోల్పోయిన వారందరికి డబుల్ బెడ్‌రూం ఇండ్లిస్తామని మంత్రి గంగుల కమలాకర్ చెప్పి ఇప్పటి వరకు కేటాయించలేదని, ఇండ్లు లేని పేదలు ఆరెపల్లి, తీగలగుంటపల్లిలలో దరఖాస్తు చేసుకున్న వారు 600మంది పైనే ఉన్నారని, ఇచ్చిన హామీ నిలబెట్టుకోకుండా మోసం చేశారని కాంగ్రెస్ నగర అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డి అన్నారు. తీగలగుంటపల్లి వద్ద రోడ్డు వెడల్పు కోసం కూల్చి వేసిన ఇండ్లను, నాలుగేళ్ల క్రితం కట్టి వదిలేసిన 60 డబుల్ బెడ్‌రూం ఇండ్లను కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు స్థానికులతో కలిసి బుధవారం పరిశీలించారు.

ఈ సందర్భంగా నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ.. మంత్రి గంగుల కమలాకర్ ప్రజలకిచ్చిన ఏ హామీ నిలబెట్టుకోలేదన్నారు. ఇప్పటికైనా ఆ కొద్ది ఇండ్లు వెంటనే కేటాయించాలని, తీగలగుంటపల్లి రోడ్డు వెడల్పులో ఇండ్లు కోల్పోయిన వారికి వెంటనే పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. మంత్రి గంగుల కమలాకర్‌కు చిత్తశుద్ధి ఉంటే ఇప్పటికైనా దరఖాస్తు చేసుకున్న వారందరికీ డబుల్ బెడ్‌రూం ఇండ్లు కట్టియ్యాలని అన్నారు. కార్యక్రమంలో నాయకులు మెతుకు కాంతయ్య, దామోదర్, నరేష్, శ్రీనివాస్‌రెడ్డి, కుర్ర పోచయ్య, దండి రవీందర్, మక్క భాస్కర్, ధనసింగ్, బొబ్బిలి విక్టర్, మామిడి సత్యనారాయణరెడ్డి, దాసరి నరసింహారెడ్డి, షహెన్షా ఎండీ చాంద్, షబానా, ములకల కవిత, లత, అన్న జ్యోతి, జిలకర రమేష్, ఆంజనేయులు, సాయిరాం, బషీర్, శివరాం, లింగన్న, రవీందర్‌రావు పాల్గొన్నారు.

రైతులను ముంచుతున్న ప్రభుత్వం

కాంగ్రెస్ సిరిసిల్ల నియోజకవర్గ ఇన్‌చార్జి కేకే మహేందర్‌రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న కేకే మహేందర్‌రెడ్డి

నవతెలంగాణ - ఎల్లారెడ్డిపేట

తెలంగాణలో రైతులను బిఆర్ఎస్ ప్రభుత్వం నిండా ముంచుతున్నదని కాంగ్రెస్ సిరిసిల్ల నియోజకవర్గ ఇన్‌చార్జి కేకే మహేందర్‌రెడ్డి ఆరోపించారు. ఎల్లారెడ్డిపేట మండలంలోని పదిర బస్టాండ్ వద్ద బుధవారం కాంగ్రెస్ పార్టీ జెండాను కేకే మహేందర్‌రెడ్డి ఆవిష్కరించి మాట్లాడారు. ప్రభుత్వం ఇప్పటివరకు రూ.లక్ష రుణమాఫీ చేయలేని పరిస్థితిలో ఉందన్నారు. రూ.1600కోట్లతో సెక్రటేరియట్ కట్టిన ముఖ్యమంత్రి రైతుల ధాన్యం తడిసిపోయి కొనుగోలు కేంద్రాలలో రైతులు ఏడుస్తుంటే ఒక్క రూపాయి కూడా ఇచ్చిన పాపాన పోలేదన్నారు. ఒకవైపు పంటలు పండక మరోవైపు అకాల వర్షాలకు నష్టపోయిన రైతులకు ధరణిలో తమ పేరుపైన భూమిలేక తహశీల్దార్ కార్యాలయాల చుట్టూ రైతులు తిరుగుతున్నారన్నారు. ప్రభుత్వాన్ని సాగనంపే కాలం దగ్గరలోనే ఉందని రైతులు ప్రభుత్వంపై తిరుగుబాటు చేసి హక్కులను సాధించుకోవాలని పిలుపునిచ్చారు. చత్తీస్‌ఘడ్ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న విధానాలను తెలంగాణలో అమలుపరచాలన్నారు. ఈ సమావేశంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొమ్మాటి నర్సయ్య జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు షేక్ గౌస్, జిల్లా కార్యదర్శి లింగంగౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాజునాయక్, మాజీ ఎంపిటిసి కొత్తపల్లి దేవయ్య, రొడ్డ రామచంద్రం,నాయకులు గంట బుచ్చాగౌడ్, బాలు యాదవ్, రాజేందర్, చెరుకు ఎల్లయ్య, శ్రీకాంత్‌రెడ్డి, గండికోట రవి, వంగ మల్లారెడ్డి, గంగయ్య, ప్రశాంత్, కిషన్, దేవ చంద్రం, విజయ్ రెడ్డి పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలుకు ఇబ్బంది లేకుండా చూడాలి

రాజన్న సిరిసిల్ల జెడ్పీ చైర్‌పర్సన్ అరుణ



సమావేశంలో మాట్లాడుత్ను జెడ్పీ చైర్ పర్సన్ న్యాలకొండ అరుణ

నవతెలంగాణ - సిరిసిల్ల

ధాన్యం కొనుగోలుకు ఇబ్బంది లేకుండా చూడాలనీ జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ న్యాలకొండ అరుణ పౌర సరఫరాల అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలో చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ అధ్యక్షతన జిల్లా స్థాయీ సంఘ సమావేశాలు నిర్వహించారు. విద్య, వైద్యం, ప్రణాళిక, ఆర్థిక, గ్రామీణాభివృద్ధి, నిర్మాణ పనుల స్టాండింగ్ కమిటీలకు జడ్పీ చైర్ పర్సన్ అధ్యక్షత వహించగా, వ్యవసాయం పై వైస్ చైర్మన్ సిద్ధం వేణు, మహిళా సంక్షేమ పై తంగలపల్లి జడ్పీటిసి పూర్మాని మంజుల, సాంఘిక సంక్షేమంపై బోయినిపల్లి జెడ్పీటీసీ కత్తెరపాక ఉమ కొండయ్య, స్టాండింగ్ కమిటీలకు అధ్యక్షత వహించారు. సమావేశంలో జడ్పీ చైర్ పర్సన్ న్యాలకొండ అరుణ మాట్లాడుతూ.. జిల్లాలో రబీ సీజన్ ధాన్యం కొనుగోలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. గన్నీ బ్యాగులు, హమాలీల కొరత, ట్రాన్స్‌పోర్ట్ సమస్య లేకుండా ఎప్పటికప్పుడు సంబంధిత అధికారులు పర్యవేక్షించి తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. రైస్ మిల్లుల వద్ద ధాన్యం అన్ లోడింగ్ త్వరితగతిన జరిగేలా చూడాలన్నారు. ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే సాధ్యమైనంత త్వరగా రైతులకు డబ్బులు వారి ఖాతాలో జమ అయ్యేలా చూడాలన్నారు. దేశంలోనే ఎక్కడా లేని విధంగా తెలంగాణ ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను చేపడుతుందని తెలిపారు. రాజన్న సిరిసిల్ల జిల్లా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలులో ఆదర్శంగా నిలుస్తుందన్నారు. వాటి గురించి క్షేత్రస్థాయిలో ప్రజలను చైతన్యవంతం చేయడమే కాకుండా ప్రతి గడపకు ప్రభుత్వ పథక ఫలాలు అందేలా అధికారులు స్థానిక ప్రజాప్రతినిధుల భాగస్వామ్యంతో కృషి చేయాలన్నారు. శాఖ పరంగా జిల్లాలో చేపడుతున్న కార్యక్రమాల పురోగతిని ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ నిర్దేశిత సమయంలో పనులు పూర్తయ్యేలా ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. జిల్లాలో పాడి అభివృద్ధికి విశేష అవకాశాలు ఉన్న దృష్ట్యా పాడి గేదెల యూనిట్లను అర్హులకు మంజూరు చేయాలన్నారు. యూనిట్లను అందజేసే ముందు వారికి ప్రత్యేక శిక్షణ ఇస్తే అధిక లాభాలు సొంతం చేసుకునే అవకాశం ఉందన్నారు. మిషన్ భగీరథ అధికారులు ప్రతివారం తమ మండలంలోని అన్ని గ్రామాలు తిరిగేలా కార్యాచరణ సిద్ధం చేసుకోవాలని అన్నారు. తద్వారా అన్ని సమస్యలు పరిష్కారం అయ్యే అవకాశం ఉందన్నారు. జిల్లాలో మినీ ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల స్థాపనకు ప్రభుత్వం 35 శాతం రాయితీ ఇస్తుందన్నారు. వ్యక్తులు గానీ, సమూహాలుగా గానీ, పాక్స్ ద్వారా గాని యూనిట్ లను స్థాపన చేయవచ్చని తెలిపారు. వ్యవసాయ సాంప్రదాయ పద్ధతుల నుంచి బయటపడుతూ పంట మార్పిడిపై దృష్టి సారించి వ్యవసాయ అనుబంధ రంగాలు, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల స్థాపనపై దృష్టి సారించాలన్నారు. మినీ ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లకు ప్రభుత్వాలు పెద్ద ఎత్తున రాయితీలు అందిస్తున్నందున ఆ అవకాశాలను అందిపుచ్చుకొని ఆర్థిక స్వావలంబన సాధించాలన్నారు. అప్పటి ప్రభుత్వాల హయాంలో లక్ష రూపాయల రుణం ఇవ్వాలంటే లబ్ధిదారులు ఎంతో కష్టపడాల్సి వచ్చేదన్నారు. మన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకు యూనిట్ల స్థాపనకు ఆర్థిక సహకారం అందజేస్తుందన్నారు. దళిత బంధు పథకం ద్వారా దళితుల జీవితాల్లో అభివద్ధి వెలుగులు నింపేలా భారీ ఆర్థిక సహాయం అందజేస్తుందన్నారు. మన ఊరు మన బడి ప్రోగ్రాం పనులు వేగవంతంగా జరగాలని దీనికి సంబందించిన శాఖలు సమన్వయం చేసుకోవాలన్నారు. ఈ సమావేశంలో వైస్ చైర్మన్ సిద్ధం వేణు, జెడ్పీటీసీలు కత్తెరపాక ఉమ కొండయ్య, గట్ల మీనయ్య, మ్యాకల రవి, గుగులోత్ కళావతి సురేష్ నాయక్, ఏస వాణి, కోఆప్షన్ సభ్యులు చాంద్ పాషా, అహ్మద్, జెడ్పీ సీఈవో గౌతమ్‌రెడ్డి, అధికారులు పాల్గొన్నారు.